



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 190 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం 30 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-





# దేశవ్యాప్తంగా నేడు నీట్ పీజీ-2026 పరీక్ష..

## - పకడ్బందీ ఏర్పాట్లు చేసిన కేంద్రం

- దేశవ్యాప్తంగా నేడు నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణ
- 2.73 లక్షల మందికి పైగా హాజరుకానున్న వైద్య గ్రాడ్యుయేట్లు
- పటిష్ఠ భద్రత, పారదర్శకతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట
- ప్రశ్నపత్రం లీక్ వదంతులు పూర్తిగా అవాస్తవమన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) సీట్ల భర్తీకి నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్-పీజీ 2026)కు సర్వం సిద్ధమైంది. ఆదివారం (ఆగస్టు 30) దేశంలోని 340 నగరాల్లో 1,300 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 2.73 లక్షల మందికి పైగా వైద్య గ్రాడ్యుయేట్లు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి .....

2

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి

# సీఎం రేవంత్ లేఖ

## - గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర....

2

## ఎంఐఎం నుంచి బహిష్కరణ..

### అవి డీప్‌ఫేక్ వీడియోలన్న ఎమ్మెల్సీ



2

## 'సర్' నోటీసుల జారీపై కలెక్టర్లకు తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక సూచనలు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీని అత్యంత నిక్కచ్చిగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. విచారణ జరిగే ప్రదేశం, తేదీ, సమయానికి సంబంధించిన వివరాలను కనీసం రెండు రోజుల ముందే ఓటరుకు తెలియజేయాలని నిర్దేశించారు.

2

## హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య



- హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య
- నీట్ పీజీ కోసం సిద్ధమవుతున్న యశ్వితగా గుర్తింపు
- ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద ఘటన.. కేసు నమోదు చేసిన పోలీసులు
- మృతురాలు కర్నూలుకు చెందిన వ్యాపారి ఏకైక కుమార్తె

2

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్




- ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల
- సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు
- మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు
- రోజుకు మూడు షిఫ్టుల్లో పరీక్షల నిర్వహణ

2

## తుమ్మిడిహట్టి బ్యారేజీ

### - మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్



- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి
- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం
- భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్
- సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత..

2




## టిబెట్‌లోనూ జలవిలయం..? నిజాలు దాస్తున్న డ్రాగన్..?



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** టిబెట్-నేపాల్ సరిహద్దులోని గైరాంగ్ పోర్టు ప్రాంతంలో సంభవించిన జల ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతుండగా, చైనా ప్రభుత్వం మాత్రం వాటిని తన దేశంలో మీడియాలో కనపడకుండా కఠిన చర్యలు చేపట్టింది. వరద విలయం తీవ్రతను, వాస్తవ నష్టాన్ని కప్పిపుచ్చుతూ సమాచారంపై ఉక్కుపాదం మోపుతోంది. ఆగస్టు 26న సంభవించిన ఈ ప్రకృతి విపత్తులో, గైరాంగ్ సరిహద్దు క్రాసింగ్ వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తూ వాహనాలను, ఇతర వస్తువులను కొట్టుకుపోతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

2

# తుమ్మిడిహట్టి బ్యారేజీ

## - మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

**మొదటిపేజీ తరువాయి..** జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# 'సర్' నోటీసుల జారీపై కలెక్టర్లకు తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక సూచనలు

**మొదటిపేజీ తరువాయి..** నోటీసు అందిన ఏడు రోజుల్లోగా వివరణ సమర్పించాలనే నిబంధనను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. అలాగే, మ్యాపింగ్ కానీ లేదా ఇతర సాంకేతిక లోపాలు ఉన్న కేసుల జాబితాను రాజకీయ పార్టీలకు అందజేయాలని సీఈవో సూచించారు. నోటీసులకు స్పందనగా సమర్పించాల్సిన పత్రాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల స్థితిగతులపై ప్రతి వారం రాజకీయ పార్టీలకు నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జి.ఎస్. చారి తదితరులు పాల్గొన్నారు.

# టిబెట్‌లోనూ జలవిలయం.. నిజాలు దాస్తున్న డ్రాగన్

**మొదటిపేజీ తరువాయి..** ప్రాణభయంతో జనం పరుగులు తీస్తున్న ఈ వీడియోలు అంతర్జాతీయ సోషల్ మీడియా వేదికలపై వేగంగా వ్యాపించాయి. అయితే, చైనాలోని సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ఇలాంటి వీడియోలను అధికారులు తక్షణమే తొలగించారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆదేశించిన సహాయక చర్యలకు మాత్రమే ప్రభుత్వ మీడియా ప్రాధాన్యతనిస్తోంది తప్ప, ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను కానీ, బాధితుల వెతలను కానీ బయటి ప్రపంచానికి తెలియనివ్వడం లేదు. టిబెట్‌లోని గైరాంగ్ కౌంటీలో కొద్దిమంది మరణించారని, విదేశీయులతో సహా వందలాది మంది గల్లంతయ్యారని చైనా అధికారులు ప్రకటించారు. అయితే, ప్రభావితమైన గ్రామాల వివరాలపై కానీ, నష్టం పూర్తి స్థాయిపై కానీ ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. మరోవైపు, నేపాల్ సరిహద్దు వైపు నుంచి వరద నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు, చిత్రాలు వెలువడుతుండగా, టిబెట్ వైపు మాత్రం సమాచారాన్ని పూర్తిగా నియంత్రించడంపై మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హిమానీనదం (గ్లేసియర్) విచ్ఛిన్నం వల్లే ఈ ఆకస్మిక వరదలు సంభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సరిహద్దుకు ఇరువైపులా గాలింపు, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ వైద్య విద్యార్థిని శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో, మృతురాలిని కర్నూలుకు చెందిన వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె యశ్వితగా పోలీసులు గుర్తించారు. యశ్విత గత ఆరు నెలలుగా హైదరాబాద్‌లో నివాసమంటూ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం శిక్షణ పొందుతోంది. శనివారం ఆమె తాను బస చేస్తున్న గదిలోనే బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యశ్విత ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఏకైక కుమార్తె మృతితో ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

# తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

# దేశవ్యాప్తంగా నేడు నీట్ పీజీ-2026 పరీక్ష.. పకడ్బందీ ఏర్పాట్లు చేసిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి..** జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ పరీక్ష ద్వారానే దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎండీ (డాక్టర్ ఆఫ్ మెడిసిన్), ఎంఎస్ (మాస్టర్ ఆఫ్ సర్జరీ) వంటి ఉన్నత వైద్య కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తారు. గతేడాదితో పోలిస్తే ఈసారి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 12.5 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (NBEMS) ఆగస్టు 26న అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. పరీక్ష మొత్తం ఒకే షిఫ్టులో జరగనుంది.

**అక్రమాలకు తావివ్వం: మంత్రి జేపీ నడ్డా**

పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. ఎన్‌బీఈఎంఎస్, టెక్నాలజీ భాగస్వాములు, ఇతర ఏజెన్సీల సంసిద్ధతను ఆయన సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, అత్యంత పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు.

ప్రశ్నపత్రం లీక్ అయిందంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను, మోసపూరిత ప్రచారాలను అభ్యర్థులు నమ్మవద్దని నడ్డా విజ్ఞప్తి చేశారు. "పరీక్ష ప్రారంభానికి కొద్ది సమయం ముందు మాత్రమే అత్యంత సురక్షితమైన, ఎన్‌క్రిప్టెడ్ విధానంలో తుది ప్రశ్నపత్రాన్ని ఎంపిక చేస్తారు. దీనికి బహుళ అంచెల సాంకేతిక, కార్యాచరణ భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. కాబట్టి, ఎవరైనా ప్రశ్నపత్రం ముందుగానే తమకు లభించిందని చెబితే అది పూర్తిగా అవాస్తవం, అభ్యర్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే" అని ఆయన తేల్చి చెప్పారు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కేవలం ఎన్‌బీఈఎంఎస్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సూచించారు.

**భారీ భద్రత, కొత్త సంస్కరణలు**

పరీక్షల సమగ్రతను కాపాడేందుకు ఈసారి పటిష్ఠమైన భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సీసీటీవీ నిఘా, బయోమెట్రిక్ వెరిఫికేషన్, సిగ్నల్ జ్యామర్లు, డైనమిక్ కంప్యూటర్ కేటాయింపు వంటి చర్యలు చేపట్టారు. పరీక్షల పర్యవేక్షణకు సెంట్రల్, రీజనల్ కమాండ్ సెంటర్ల ద్వారా లైవ్ మానిటరింగ్ చేయనున్నారు. ఇందుకోసం 60,000 మందికి పైగా సిబ్బందిని నియమించారు.

ఈ ఏడాది విద్యార్థుల సౌలభ్యం కోసం పలు సంస్కరణలు ప్రవేశపెట్టారు. అభ్యర్థులు తమ సొంత రాష్ట్రంతో పాటు మరో రెండు రాష్ట్రాలను పరీక్షా కేంద్రాల కోసం ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. పరీక్ష జరిగే నగరం సమాచారాన్ని మూడు వారాల ముందే తెలియజేయడంతో, ప్రయాణ ఏర్పాట్లకు విద్యార్థులకు తగినంత సమయం లభించింది. పరీక్షా విధానంలో కూడా మార్పులు చేశారు. 210 నిమిషాల్లో 180 ప్రశ్నలకు సమాధానమిచ్చేలా సమయాన్ని పెంచారు. రిజిస్ట్రేషన్, పరీక్ష సమయంలో ఆధార్ ఆధారిత గుర్తింపును తప్పనిసరి చేశారు. వేలిముద్రలు సరిపోలని సందర్భాల్లో ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ వెరిఫికేషన్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించనున్నారు.

# ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ లేఖ

## - గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి..** ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (EROలు) తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంఐఎం నుంచి బహిష్కరణ..

## అవి డీప్‌ఫేక్ వీడియోలన్న ఎమ్మెల్సీ

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను ఎంఐఎం పార్టీ నుంచి బహిష్కరించడం తెలిసిందే. సోషల్ మీడియాలో ఆయనకు సంబంధించిన కొన్ని అభ్యంతరకర వీడియోలు వైరల్ కావడంతో పార్టీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే, ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలని, తనను అప్రతిష్ఠపాలు చేసేందుకే ఈ కుట్రకు పాల్పడ్డారని రహ్మత్ బేగ్ ఆరోపించారు. పార్టీ బహిష్కరణకు ముందే తన కుటుంబంతో కలిసి మక్కా వెళ్లిన రహ్మత్ బేగ్, అక్కడి నుంచే ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. హైదరాబాద్‌లోని తన స్నేహితులు ఫోన్ చేసి సోషల్ మీడియాలో కొన్ని అశ్లీల వీడియోలు వైరల్ అవుతున్నట్లు సమాచారం అందించారని ఆయన పేర్కొన్నారు. ఆ వీడియోలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కొందరు ఉద్దేశపూర్వకంగానే తనపై కుట్ర పన్నారని ఆయన స్పష్టం చేశారు. తనతో పాటు పార్టీని, పార్టీ అధినేతలు అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీల ప్రతిష్ఠను దిగజార్చేందుకే ఈ డీప్ ఫేక్ వీడియోలను సృష్టించారని ఆయన వివరించారు. ఈ అంశంపై తాను ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగంతో పాటు గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశానని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని రహ్మత్ బేగ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 28వ తేదీ రాత్రి ఎంఐఎం అధిష్ఠానం ఆయనను తక్షణమే పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. శాసన మండలి సభ్యత్వానికి కూడా వెంటనే రాజీనామా చేయాలని ఆదేశించింది. అయితే, బహిష్కరణకు గల నిర్దిష్ట కారణాలను పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. తాజా పరిణామాలపై స్పష్టత ఇవ్వాలని ఇతర రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎవరెస్ట్, లాల్జీ గోధూ ఇంగువపై ఎఫ్ఎస్ఎస్ఏఐ నిషేధం..

## - నాణ్యతా లోపాలే కారణం




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రముఖ మసాలా దినుసుల బ్రాండ్లు ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్, లాల్జీ గోధూ కంపెనీలకు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (FSSAI) గట్టి షాక్ ఇచ్చింది. ఈ రెండు సంస్థలు విక్రయిస్తున్న కాంపౌండెడ్ ఇంగువ (హింగ్ పౌడర్) నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేదని తేలడంతో, వాటి అమ్మకాలపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు శనివారం ప్రకటించింది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం ఈ నిషేధ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. మార్కెట్‌లో నిరంతర నిఘా, చట్టపరమైన నమూనాల సేకరణ అనంతరం జరిపిన పరీక్షల్లో ఈ రెండు కంపెనీల ఇంగువ ఉత్పత్తులు నాణ్యత తక్కువగా (సబ్-స్టాండర్డ్) ఉన్నాయని, కొన్ని సందర్భాల్లో తప్పుడు బ్రాండింగ్ (మిస్‌బ్రాండెడ్) లేదా కల్తీకి గురైనట్లు గుర్తించామని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.

**ఎవరెస్ట్ ఉత్పత్తుల్లో తీవ్ర లోపాలు**

ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్ విక్రయిస్తున్న ఇంగువ పొడి, దాని వేరియంట్లలో నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఒక నమూనాలో ఆల్కహాలిక్ ఎక్స్‌ట్రాక్ట్ నిబంధనల ప్రకారం కనీసం 5 శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 0% ఉన్నట్లు ప్రయోగశాల పరీక్షల్లో తేలింది. అదేవిధంగా, ఎవరెస్ట్ యెల్లో హింగ్ పౌడర్‌లో 3.29%, బ్లాక్ హింగ్ పౌడర్‌లో 4.4 శాతం మాత్రమే ఆల్కహాలిక్ ఎక్స్‌ట్రాక్ట్ ఉన్నట్లు గుర్తించారు. గతంలో కూడా ఈ కంపెనీకి చెందిన చికెన్ మసాలా, గరం మసాలా, ఎగ్ కర్రీ పౌడర్ వంటి ఉత్పత్తుల లేబులింగ్‌లో లోపాలు ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తుచేసింది.

**లాల్జీ గోధూ ఇంగువలోనూ అదే పరిస్థితి**

లాల్జీ గోధూ కంపెనీకి చెందిన పొడి, గడ్డల రూపంలో ఉన్న ఇంగువ నమూనాలు కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలింది. అంతేకాకుండా, ఇంగువ తయారీకి ఉపయోగించే ముడిసరుకులోనూ అధికంగా స్టార్చ్ (పిండి పదార్థం) ఉన్నట్లు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఇంగువలో స్టార్చ్ ఒక శాతానికి మించి ఉండకూడదు. మార్కెట్‌లో సేకరించిన పలు బ్యాచ్‌ల నమూనాల్లో ఈ ఉల్లంఘనలు విస్తృతంగా ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది.

ఈ నేపథ్యంలో, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎవరెస్ట్, లాల్జీ గోధూ కంపెనీలు తమ ఇంగువ ఉత్పత్తుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశించింది. తమ ఉత్పత్తుల్లోని లోపాలను సరిదిద్దడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఇకపై కేవలం నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే తయారుచేసి విక్రయించాలని స్పష్టం చేసింది. ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## భూ వివాదంలో మానసిక క్షోభ కు గురవుతున్న ఆయిల్ బుజ్జమ్మ

- 23వ రోజుకు చేరిన వృద్ధురాలు అయిల్ బొజ్జమ్మ దీక్ష
- అక్రమ పట్టా రద్దు చేసి.. భూమిని తిరిగి ఇవ్వాలని డిమాండ్



**తలకొండపల్లి, ఆగస్టు 29, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆయిల్ బొజ్జమ్మ తన భూమి కోసం చేపట్టిన దీక్ష 23వ రోజుకు చేరుకుంది. బొజ్జమ్మకు మద్దతుగా గ్రామస్తులు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.'భూమి మాదే.. న్యాయం చేయాలి'తన వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్, రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం భూమిని అప్ప గించామని బొజ్జమ్మ తెలిపారు.అయితే కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపిం చారు. ప్రస్తుతం భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భూమిని తిరిగి ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని కోరారు.అక్రమ పట్టా రద్దు చేయాలని 23వ రోజు దీక్షకు మద్దతుగా యువజన సంఘాల నాయకులు,గ్రామస్తులు,యువకులు శనివారం బుజ్జమ్మకు మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీనివాస్ మాట్లాడుతూ..అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఉన్నతాధికారులు విచారణ చేయాలి,భూ వ్యవహారంపై రెవెన్యూ,పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు."న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో నినదించారు.ఈ కార్యక్రమంలో బొమ్మ శంకరయ్య బొమ్మ,శ్రీకాంత్,రమేష్ గౌడ్,దేవేందర్,నరసింహ,శేఖర్,అనిల్ గౌడ్, బి శ్రీకాంత్ యాదవ్, గుంత రవికుమార్, చీపిరి మహేష్ యాదవ్, అయిల్ శశి కిరణ్ గౌడ్, తిరుమణి అభిషేక్ గౌడ్,కటికల మధు యాదవ్,వి, శ్రీకాంత్ యాదవ్,తిరుపతి,శేఖర్, లచ్చయ్య గౌడ్,ఆయిల్ వెంకటేష్ గౌడ్,సుధాకర్,,శ్రీను,వెంకటయ్య,గోపాల్,యాదగిరి,నరసింహ,శ్రీను,రవి,కొత్తపేట చెన్నయ్య,మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ : డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

- పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి

**ఖమ్మం, ఆగస్టు 29 , నేటి శుభోదయ :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్–ఇన్– ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబి అండ్ జివై) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్–ఇన్– ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్ –2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్–ఇన్–ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam.telangana.gov.in ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మానసిక వత్తిడిని తట్టుకోగలిగినప్పుడే లక్ష్యాలను అధిగమించగలం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు




**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** విద్యార్థులు మానసిక వత్తిడిని తట్టుకొగలిగినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. శనివారం నాయబజార్ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడి, ఆదిగమించడం ఏలా అనే అంశం పైనా అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మానసిక వత్తిడికి గురవుతున్నారని దీనికి కుటుంబసమస్యలు, సమాజంలో ఎదురయ్యే సమస్యలు కారణమని, ఫలితంగా విద్యార్థులు ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా, ప్రశాంతమైన మనసుతో లక్ష్యాలను చేరుకోవాలని అందుకు విద్యార్థులకు నిరంతరంగా అవగాహనా శిబిరాలు నిర్వహించాలని పిలునిచ్చారు. సమావేశం ఏర్పాటుచేసిన కళాశాల సిబ్బందిని అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడినారు,అలాగే ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు, అలాగే పిల్లలు సైతం తల్లిదండ్రులతో ప్రేమ పూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, చదువుల ఒత్తిడి కారణంగా చాలామంది విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడిని ఎలా జయించాలి, మానసిక ఉల్లాసానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. నిరంతరం యోగా, ధ్యానం చేయడం మరియు సానుకూల దృక్పథంతో ఉండటం ద్వారా ఒత్తిడిని సులభంగా అధిగమించవచ్చని నిరంతర సాధన ద్వారానే దీన్ని సాధించావచ్చని అయన పేర్కొన్నారు.కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ, డాక్టర్ ఐ దేవిశ్రీ, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సోహెల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ధనమ్మ, హెచ్ ఈ ఓ లు సత్యనారాయణ, బి వీరన్న, జడ్ ఎస్ జయపాల్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు వై అనిత, కె జాన్ పాటిల్, ఏ ఎన్ ఎం శారద, అధ్యాపక సిబ్బందితోపాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తికి ఘన సన్మానం



**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్రీడారంగానికి విశేష సేవలందిస్తున్న వివిధ క్రీడా విభాగాల కోచ్‌లను ఘనంగా సత్కరించారు.జిల్లాలో టేబుల్ టెన్నిస్ క్రీడాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి, ప్రముఖ కోచ్ వి.ఎస్.ఎస్. సాంబమూర్తిని ఉత్తమ కోచ్‌గా అభినందిస్తూ జిల్లా యువజన, క్రీడల అధికారి (డివైఎస్ఓ) టి. సునీల్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించారు. శాలువా, జ్ఞాపికతో ఆయనను ప్రత్యేకంగా గౌరవించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో టేబుల్ టెన్నిస్ క్రీడను అద్భుతంగా ముందుకు తీసుకెళ్లడంలో సాంబమూర్తి పాత్ర ఎనలేనిదని, నిరంతర సాధనతో క్రీడాకారులను ఛాంపియన్లుగా మలుస్తున్నారని ప్రశంసించారు.అనంతరం జిల్లా క్రీడాధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి క్రిస్టఫర్ బాబు , జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జిఎఫ్) కార్యదర్శి జి. రామారావు, ఎల్.సి.టి బోర్డు మెంబర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరెడ్డి తదితరులు సాంబమూర్తి సేవలను కొనియాడారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తూ ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువస్తున్న కోచ్‌లందరినీ వారు సామూహికంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కోచ్‌లకు జరుగుతున్న ఈ ఘన సత్కారాన్ని, క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల సీనియర్ కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిరికొండలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 29, నేటి శుభోదయ :** మండల పరిధిలోని సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మరియు నాయకులు చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన కార్డులను అందజేశారు.ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతీ అర్హులైన కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతోనే ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్, ఉప సర్పంచ్, జీపీఓ (GPO), పంచాయతీ కార్యదర్శి (సెక్రెటరీ), సీనియర్ నాయకులు దేగం సాయన్న, మండల వైస్ ప్రెసిడెంట్ రాము మొట్టల, గ్రామ శాఖ అధ్యక్షులు కోలిప్యాక రాజు, రాజేందర్ గౌడ్, దిగంబర్, గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్ గంగూలీ, మాజీ సర్పంచ్ చిట్యాల రవిశంకర్ (JGR), చాకలి రమేష్, అద్దాల రాజేశ్వర్, స్థానిక వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రేషన్ డీలర్లు భూషణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కీలక సమీక్ష.



**రాజేంద్రనగర్,ఆగస్టు29, నేటి శుభోదయ :** లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు అన్ని విధాలుగా ఇంద్రమ్మ ఇండ్లు సుందరికరణ చేసి ఇవ్వడం జరుగుతుందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల (హౌసింగ్) పథకంపై ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక,మౌలిక సదుపాయాల కల్పన,పంపిణీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు.అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,పారదర్శకంగా ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ రివ్యూ సమావేశంలో రాజేంద్రనగర్ డీసీ సురేందర్,అత్తాపూర్ డీసీ మల్లయ్య,నార్సింగి సర్కిల్ డీసీ లక్ష్మారెడ్డి,శంషాబాద్ డీసీ సుమన్ రావు,హౌసింగ్ పీడీ చెంబె నాయక్ తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ముక్కంటి, చిలుకూరి ప్రసాద్, బానోతు నాగేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, బొమ్మగాని వీరయ్య, జడ లక్ష్మయ్య, జడ సంగయ్య, అంబాల అయోధ్య, అంబాల ఉదయ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే యం డి సి లో మేజర్ ధ్యాన్ చంద్ కు ఘన నివాళి



**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ** ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ కు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఆగస్టు 29 తేదీన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాలలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణారావు మాట్లాడుతూ యువతలో శారీరక దృఢత్వాన్ని ఆరోగ్యకరమైన జీవనశైలిని మరియు క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు భారతదేశానికి హాకీ ఆటలో ఒలింపిక్స్ లో వరుసగా మూడు బంగారు పథకాలు అందించిన మహోన్నత ఆటగాడు అని హాకీ ఆటకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. కావున విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థుల లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని అప్పుడే ధ్యాన్ చంద్ మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. సి.హెచ్ ఆంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ జే. ఉపేందర్, లక్ష్మణ్, వంశీ ప్రియ, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ కేర్ ఆప్టికల్స్ కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్




**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :**
స్థానిక వైరా రోడ్డు నందు శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఐ.కేర్ ఆప్టికల్స్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా , జిల్లా నాయకులు కమర్తపు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## సీతాయిపేట్‌లో ఎస్ఐఆర్-2 ఓటర్ జాబితా ప్రత్యేక కార్యక్రమం



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి , ఆగస్టు 29, నేటి శుభోదయ :**
ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ఐఆర్–2 ఓటర్ జాబితా అవగాహనా కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ టి. శాంత, గ్రామ సర్పంచ్ సిహెచ్ భూమేష్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలోని వివరాల సవరణ మరియు పరిశీలన ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, ప్రతీ ఒక్కరూ తమ హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని స్పష్టం చేశారు

## ఫీజుల బకాయిల విడుదలకు బీజేపీ నిరసన దీక్ష

### - ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి




**కేశంపేట, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ఫీజుల బ కాయి– బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కేశంపేట మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు దీక్షా శిబిరానికి చేరుకుని రాజ్ భూపాల్ గౌడ్‌కు మద్దతు ప్రకటించారు.విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బకాయిల విడుదల కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేశంపేట బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.

## ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు : ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్





**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :**
శానిటేషన్ పనులపై సానిటరీ ఇన్‌స్పెక్టర్లతో కమిషనర్ సమీక్ష ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పారిశుధ్యంగా ఉంచాలనే ఉద్దేశంతో మున్సిపల్ కమిషనర్ శనివారం సాయంత్రం సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్‌మెంట్ విభాగం అధికారులతో శానిటేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి 100 శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ, జీ.వి.పి. పాయింట్ల క్లీనింగ్, రోడ్ల శుభ్రత, డిసిల్టింగ్, ఓపెన్ ప్లాట్ల క్లీనింగ్ తదితర అంశాలపై డివిజన్‌ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైతే పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయో గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు క్విక్ రెస్పాన్స్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నగరంలో ఎక్కడైనా పారిశుధ్య సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా ఈ యూనిట్ పనిచేయనుంది.అదే విధంగా డోర్ టు డోర్ చెత్త సేకరణలో ఎలాంటి అంతరాయం లేకుండా అదనంగా 5 ట్రాక్టర్లు, 10 మంది డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ప్రతి ఆటో, ట్రాక్టర్ రోజుకు కనీసం రెండు ట్రిప్పులు వేసేలా, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరిగేలా సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి సానిటరీ ఇన్‌స్పెక్టర్ పరిధిలోని డివిజన్లలో ప్రతిరోజూ రెండు గ్యాంగ్ వర్కర్లతో ప్రత్యేక క్లీనింగ్ కార్యకలాపాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా స్లీపింగ్/క్లీనింగ్ మిషన్లు, కార్మికులను వినియోగిస్తూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఓపెన్ ప్లాట్లలో చెత్త పేరుకుపోకుండా యజమానులతో క్లీనింగ్ చేయించాలని, క్లీనింగ్ చేయని ఓపెన్ ప్లాట్ యజమానులపై రూ.5,000 జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల ఓపెన్ ప్లాట్ల వద్ద నోటీస్ బోర్డులు ఏర్పాటు చేసి, యజమానులకు బాధ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.డ్రైనేజీ క్లీనింగ్‌కు సంబంధించి కూడా ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి, సమస్యలు ఉన్న ప్రాంతాల్లో వెంటనే డిసిల్టింగ్ పనులు చేపట్టాలని ఆదేశించారు.సిబ్బంది హాజరు విషయంలో ప్రతి జవాను, వర్కర్ సమయానికి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.నగరంలోని ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణానగర్‌లో వేడుక సిల్క్ షాపింగ్ మాల్ ప్రారంభం

**బడంగ్‌పేట్, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
బడంగ్‌పేట్ అన్నపూర్ణానగర్ కాలనీ మెయిన్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వేడుక సిల్క్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు జగన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు.అనంతరం షాపింగ్ మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన వస్త్రాల కలెక్షన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. బడంగ్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం అ భిన ంద నీయ మ న్నారు. నాణ ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఇటువంటి వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ద్వారా ప్రజలకు మెరుగైన షాపింగ్ సౌకర్యాలు అందడంతో పాటు పలువురికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.నిర్వాహకులు జగన్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో వేడుక సిల్క్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు నచ్చే విధంగా నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యమన్నారు.వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ధర్పల్లి మోడల్ స్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం & జాతీయ క్రీడా దినోత్సవం

**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 28, నేటి శుభోదయ :**
స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో శనివారం తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాషా ఉద్యమకర్త శ్రీ గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని 'తెలుగు భాషా దినోత్సవం', అలాగే హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని 'జాతీయ క్రీడా దినోత్సవం' వేడుకలను ఒకే వేదికపై వైభవంగా జరిపారు.పాఠశాల ప్రిన్సిపల్ పాలా శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మాతృభాష అయిన తెలుగు ప్రాముఖ్యతను, దాని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ (SMC) కమిటీ చైర్మన్ లక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సదాశివపేటలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- **ఒలింపిక్ టార్చ్, బ్యాండ్ మేళాలతో ఆకట్టుకున్న క్రీడా ర్యాలీ**
- **600 మందికి పైగా విద్యార్థుల పాల్గొనడం**



**సదాశివపేట, ఆగస్టు 29, నేటి శుభోదయ :** మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని సదాశివపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమైన క్రీడా ర్యాలీ గాంధీ చౌక్ మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకుంది.ఈ ర్యాలీలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 600 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఒలింపిక్ టార్చ్‌లతో పాటు బ్యాండ్ మేళాలతో, తమ తమ పాఠశాలల బ్యానర్లను ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు.జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం మరియు మున్సిపల్ కమిషనర్ శివాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శాంతికి చిహ్నంగా శాంతి కపోతాలను గాలిలోకి ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, హాకీ క్రీడలో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చిన గొప్ప క్రీడాకారుడని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలని సూచించారు.అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా శిక్షణ అందిస్తున్న ముజీబ్ మన్సూర్ మాస్టర్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. పట్టణంలోని విద్యార్థులకు క్రీడా అవకాశాలను అందిస్తూ, ప్రతిభను వెలికితీసేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.4×100 మీటర్ల రిలేలో బాలికల ప్రతిభఅండర్–17 బాలికల 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన శివాని, ఇందు, ప్రవళిక, స్రవంతి బృందం మొదటి స్థానంలో నిలిచింది. విజేతలకు సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ ముజీబ్ గారు ₹2,000 నగదు బహుమతి అందించి అభినందించారు.అండర్–17 బాలుర విభాగంలో విజేతలుఅండర్–17 బాలుర పరుగు పందెంలో మోనాప్లే సీబీఎస్ఈ స్కూల్‌కు చెందిన ప్రకాష్ మొదటి స్థానంలో నిలవగా, తారీఫ్ ఖాన్ తెలంగాణ మైనార్టీ స్కూల్‌కు చెందిన విద్యార్థి రెండో స్థానంలో, విజ్ఞాన్ మోడల్ స్కూల్ విద్యార్థి అవేస్ మూడో స్థానంలో నిలిచారు.200 మీటర్ల బాలికల పరుగు పందెంబాలికలకు నిర్వహించిన 200 మీటర్ల పరుగు పందెంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన శివాని మొదటి స్థానంలో నిలిచారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన పావని రెండో స్థానంలో, విజ్ఞాన్ మోడల్ పాఠశాలకు చెందిన కృషి కుమారి మూడో స్థానంలో నిలిచారు. విజేతలకు ముఖ్య అతిథులు మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో DYFI జిల్లా కార్యదర్శి అనిల్, ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు నాగుల విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కలాలి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు రెహమత్, శంకర్ గౌడ్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, పట్టణంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# [redacted]ందా?

- **అధికార [redacted]**
- **అధికారుల [redacted]**
  **దురుసు [redacted]**
- **వికలాంగు[redacted]**
- **తోటి ఉ[redacted]**
- **హెడ్ మా[redacted]**
  **ఉపాధ్యాయులు**

**ఖమ్మం, ఆగస్టు 28, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల బాలాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హెడ్ మాస్టర్ తమను మానసికంగా వేధిస్తున్నాడంటూ బాలాజీ నగర్ లోని ఎం.పీ.పీ.ఎస్ అధ్యాపక బృందం స్థానిక ఎంఈఓకి ఫిర్యాదు చేశారు. వివరాలలోకెళితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుంచి తమ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 38 మంది విద్యార్థులను పంపించామని తెలిపారు. తమ పాఠశాల నుంచి వెళ్లిన విద్యార్థులను క్లాస్ రూమ్ లో మీరు చదివి వచ్చిన పాఠశాలలోని ఉపాధ్యాయులు [redacted]ళ్లకే రాదు వాళ్లు మీకేం చెప్తారు అంటూ అవ[redacted]డటమే కాకుండా, స్వతంత్ర దినోత్సవం [redacted]ండుగకు మా ఉపాధ్యాయ బృందం హాజరైతే [redacted]రు వచ్చారు, మిమ్మల్ని ఎవరు రమ్మన్నారు [redacted] ముందే అవమానపరిచే విధంగా మాట్లాడ[redacted]మాపై నిందలు మోపి గ్రామంలో ప్రచారం [redacted]రు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే, నన్ను బెదిరిస్తారా? పై అధికారుల అంతా నా వల్లే, మీ సంగతి చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతుందని వారు పేర్కొన్నారు. వికలాంగులుగా ఉన్న జీవితంలో ఎన్నడూ బాధపడకుండా, ఎవరి మీద ఆధారపడకుండా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదిస్తే, నేడు హెచ్ఎం ప్రవర్తనతో మానసికంగా కృంగిపోయి, ఆత్మహత్యకు ప్రేరేపించేలా ప్రవర్తిస్తుందని తమ ఆవేదనను విన్నవించుకున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలని వారు ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు.

# జంటనాగుల 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



**సంగారెడ్డి, ఆగస్టు 28, నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణం పాతకేరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠ 6వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు దంపతులు జంటనాగులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ ఇక్కడ ఎల్లమ్మ తల్లి స్వయంబుగా వెలసి ఉన్నారని, కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగు బంగారమై నిలుస్తుందన్నారు. అమ్మవారు చెప్పిన విధంగా ఆలయ ప్రాంగణంలో జంటనాగులను ప్రతిష్ఠించామని, ఈ నాగులను పూజించి నట్లయితే వారికి సంతానం కలుగుతుందని పులిమామిడి మమత అన్నారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జంటనాగులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్, కళావతి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పద్మ మాణిక్యం, పరమదాసు, సంగమేష్, మాణయ్య, మడుపతి బ్రహ్మంస్వామి, మహిళలు శశికళ, రాణి, లక్ష్మమ్మ, జయమ్మతో పాటు పీఎంఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, అనిల్, గుణాకర్, అఖిల్, చెన్వీర్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకునూరులో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు

**కేశంపేట, ఆగస్టు 29, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు తెలిపారు. ఆగస్టు 30న మాంకాలమ్మ బోనాలు, సెప్టెంబర్ 2న పోతురాజు, ఈదమ్మ బోనాలు, సెప్టెంబర్ 3న పోచమ్మ బోనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆయా దేవతలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామస్థులు సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు నగారా.

## - ఆగస్టు 31లోపు సభ్యత్వం తప్పనిసరి




**ఆభద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** భద్రాచలం పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నికలకు అడ్వైజర్ కమిటీ ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ మేరకు కమిటీ ప్రతినిధులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల విధివిధానాలను వెల్లడించారు.పట్టణంలోని వ్యాపారులు, దుకాణదారులు తప్పనిసరిగా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియకు ఆగస్టు 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. గడువు అనంతరం కొత్త సభ్యత్వ దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు.సభ్యత్వ నమోదు పూర్తయిన అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులైన సభ్యుల తుది జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్‌లో ఎన్నికల తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు.ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని అడ్వైజర్ కమిటీ పేర్కొంది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం అనుమతిస్తామని తెలిపింది. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, పట్టణ వ్యాపార రంగ అభివృద్ధికి బలమైన వేదికగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమని పేర్కొంది.సమావేశంలో తాండ్ర రమణారావు, యశోద రాంబాబు, బాబుజి, సలీం, ఎస్‌కేటీ రాము, చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా అనాథ పిల్లలకు అండగా సేవలు

## - కూనూరు యుగంధర్‌కు గౌరవ డాక్టరేట్






**వరంగల్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** గత 25 సంవత్సరాలుగా అనాథ పిల్లలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందిస్తూ సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న కూనూరు యుగంధర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన అందిస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని హుస్నూర్ పట్టణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కూనూరు యుగంధర్ ఈ గౌరవాన్ని అందుకున్నారు.చిన్నారులకు విద్య, వైద్య సదుపాయాలు అందించడంతో పాటు వారికి అండగా నిలుస్తూ గత రెండున్నర దశాబ్దాలుగా యుగంధర్ కొనసాగిస్తున్న సేవలను నిర్వాహకులు అభినందించారు. సమాజంలో నిరాదరణకు గురవుతున్న అనాథ పిల్లల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ సీఈఓ డాక్టర్ ఎల్జిబిత్ థామస్, ప్రొప్రైటర్ జాన్ విల్సన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సామాజిక సేవా రంగంలో యుగంధర్ చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు.అదేవిధంగా సామాజిక సేవా రంగంలో అందించిన సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును వరంగల్ జిల్లా సహకార శాఖ అధికారి డాక్టర్ బి. సంజీవ్ రెడ్డి, డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను పలువురు అభినందించారు.కార్యక్రమంలో గాలి మధు యాదవ్, అరుణ్ కుమార్, శ్రీరామ్, కరుణాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు. పలువురు నాయకులు, సామాజిక సేవా కార్యకర్తలు యుగంధర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# కేశంపేట నూతన ఎస్ఐ పరమేష్‌కు ఘన సన్మానం




**కేశంపేట, ఆగష్టు 29, నేటి శుభోదయ :** కేశంపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా విచ్చేసిన ఎస్ఐ శ్రీ పరమేష్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కేశంపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని వారు పేర్కొన్నారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పరమేష్‌కు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐ నరహారి,కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్, కేశంపేట మాజీ సర్పంచ్ ఎన్నం శ్రీధర్ రెడ్డి, బోధనంపల్లి సర్పంచ్ ఏదిరే నాగేష్, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, వీరమళ్ళ సంతోష్ కుమార్, కొక్కల కుమార్, చెన్నయ్య, కాకునూర్ పంది లింగం తదితరులు పాల్గొన్నారు. నూతన ఎస్ఐ పరమేష్‌కి మండల ప్రజల తరఫున నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# రేడియల్ రోడ్డు డిజైన్‌పై రైతుల ఆందోళన





**షాబాద్,ఆగస్టు 29,నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ గ్రామాలకు చెందిన రైతులు రేడియల్ రోడ్డు కూడలి డిజైన్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. జంక్షన్ నిర్మాణంలో సుమారు 46 ఎకరాల భూమి ప్రభావితమవుతుందని, ఒకవైపు తక్కువగా, మరోవైపు ఎక్కువగా భూములు కోల్పోయేలా డిజైన్ ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సాగుభూములకు అధిక నష్టం జరుగుతోందని పేర్కొంటూ పెగ్ మార్కింగ్‌ను అడ్డుకున్నారు.రోడ్డు డిజైన్‌ను పునః పరిశీలించి రైతులకు నష్టం తగ్గేలా సమతుల్యమైన డిజైన్ రూపొందించాలని కోరుతూ షాబాద్ MROకు వినతి పత్రం అందజేశారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి, వారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డిజైన్‌ను పునఃపరిశీలించాలని MRO కి సూచించారురైతుల అభ్యంతరాలను పరిశీలించి మూడు రోజుల్లో పునఃపరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని MRO హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే తమ భూములు, జీవనోపాధికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# సింగరేణి పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం.

## - తెలుగు భాషపై పట్టు సాధించాలి: ఎస్. రమేష్




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** మణుగూరు ఏరియాలోని పీవీ కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ హాజరై గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి, వ్యవహారిక భాషోద్యమంలో ఆయన పాత్రను వివరించారు. తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ, విద్యార్థులు మాతృభాషను ప్రేమించి, గౌరవించాలని సూచించారు. తెలుగు రాయడంలో అక్షరదోషాలు లేకుండా శుద్ధమైన భాషను ఉపయోగిస్తూ భాషపై మంచి పట్టు సాధించాలని పిలుపునిచ్చారు.ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మాతృభాషపై ప్రతి విద్యార్థి అభిమానం పెంపొందించుకోవాలని, నిత్య జీవితంలోనూ తెలుగును విస్తృతంగా ఉపయోగించాలని కోరారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని చాటే నాటికలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి మాట్లాడుతూ, విద్యార్థుల్లో తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడంపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు ఎం. వేణు, ఉపాధ్యాయులు మస్తానయ్య, లక్ష్మి , దయానంద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహణ




**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమానికి సంబంధించిన నెలవారీ సమీక్ష సమావేశం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారం, ఐడీఓసీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. ప్రవీణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్ రావు అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న లెప్రసీ నోడల్ పర్సన్స్, నోడల్ అధికారులతో కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎల్. ప్రవీణ గారు మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుష్టు వ్యాధి అనుమానిత కేసులు జీరోగా నమోదు కావడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జీరో కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అనుమానిత కేసులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో మరింత చురుకైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా, జిల్లాలో అంగవైకల్యంతో బాధపడుతూ రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ కు అర్హత కలిగిన కుష్టు బాధితులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స అందేలా సంబంధిత కేంద్రాలకు పంపించాలని సూచించారు. కుష్టు బాధితుల్లో ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలని తెలిపారు.కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వెంటనే బహుళ ఔషధ చికిత్స అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో నోడల్ పర్సన్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కొత్తగా మల్టీబాసిల్లరీ కుష్టు కేసు గుర్తించినప్పుడు, ఆ కేసు నివసిస్తున్న ప్రాంతంలోని పరిసర గృహాలలో తప్పనిసరిగా కాంటాక్ట్ సర్వే నిర్వహించాలని తెలిపారు. అలాగే, కొత్తగా గుర్తించిన కుష్టు బాధితుల సన్నిహిత సంబంధితులకు మార్గదర్శకాల ప్రకారం సింగిల్ డోస్ రిఫాంపిసిన్ అందించాలని సూచించారు. దీని ద్వారా కుష్టు వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు.అలాగే, ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశాలకు అధికారులు, నోడల్ పర్సన్స్ సమయపాలన పాటిస్తూ తప్పనిసరిగా హాజరు కావాలని, సంబంధిత నెలవారీ నివేదికలను సకాలంలో జిల్లా కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్ రావు మాట్లాడుతూ, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో పాటు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం కూడా అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించే సమయంలో ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని సూచించారు.కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించినట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, తద్వారా జిల్లాలో కుష్టు వ్యాధి వ్యాప్తిని నియంత్రించి నిర్మూలన లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ అధికారి మల్లయ్య, ఫిజియోథెరపిస్ట్ బద్రు, డీపీఎంఓలు శాస్త్రి, కృష్ణమూర్తి, కృష్ణ, వినోద్ కుమార్ లు అలాగే జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి విచ్చేసిన లెప్రసీ నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా దివ్యాంగుల “సమర శంఖారావం”



**ఎల్బీనగర్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, దివ్యాంగుల హక్కుల సాధన కోసం “సమర శంఖారావం” సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్, సబితా ఇంద్రా రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తారు.దివ్యాంగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..ఎన్నికల ముందు దివ్యాంగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసింది.రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదు? అని నాయకులు ప్రశ్నించారు.కేసీఆర్ గారి బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రూ.500గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016కు పెంచింది. దివ్యాంగుల రిజర్వేషన్లను పెంచింది. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేసి, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హామీలు ఇవ్వడంలో ముందుండి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది.రాష్ట్రంలోని 5 లక్షలకుపైగా ఉన్న దివ్యాంగులకు పెన్షన్ బకాయిలు పేరుకుపోయినా, వాటిని చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు మండిపడ్డారు.దివ్యాంగులకు రావాల్సిన పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం!దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.పెన్షన్ బకాయిలను తక్షణమే చెల్లించాలి.రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ హామీని నెరవేర్చాలి.దివ్యాంగుల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడాలి.దివ్యాంగుల హక్కుల సాధన కోసం పోరాటం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు, దివ్యాంగులకు న్యాయం జరిగే వరకు ఈ సమర శంఖారావం కొనసాగుతూనే ఉంటుంది అని నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# మీడియా గొంతు నొక్కితే ప్రజాస్వామ్యం మూగబోతుంది

## : డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** వికారాబాద్: ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుందని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని లాలాగూడ సమీపంలోని శివకేశవ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన నవ తెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీడియా వారధిగా పనిచేస్తుందని అన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావడంతో పాటు, పాలకులు మరియు అధికార యంత్రాంగం దృష్టికి ప్రజా సమస్యలను తీసుకెళ్లడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మీడియా గొంతు నొక్కితే ప్రజాస్వామ్యం మూగబోతుందని అన్నారు.గత 11 సంవత్సరాలుగా నవ తెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, సామాన్యుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషిస్తోందని అభినందించారు. స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని అన్నారు. ప్రజల పక్షాన మరింత బలంగా నిలిచి, వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకెళ్తూ నవ తెలంగాణ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం నవ తెలంగాణ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు, సిబ్బందికి, పాఠకులకు డాక్టర్ మెతుకు ఆనంద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నవ తెలంగాణ ప్రతినిధులు, పాత్రికేయులు, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ల నిర్మాణాలకు శ్రీకారం...





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** భద్రాచలం వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు–2027కు సంబంధించి భద్రాచలంలో పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. గోదావరి పరివాహక ప్రాంతంలో చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భూమిపూజ నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జేసీబీతో మట్టి తీసి పనులకు శ్రీకారం చుట్టారు.నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో తొలి విడతగా రూ.46.65 కోట్లతో పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. రెండో విడతలో రూ.1.75 కోట్లు, మూడో విడతలో రూ.60 లక్షలు కలిపి మొత్తం రూ.49 కోట్లతో పుష్కర ఘాట్లు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.తొలుత భద్రాచలంలో, అనంతరం దుమ్ముగూడెం మండలం పర్ణశాల, బూర్గంపాడు మండలం మోతేపట్టినగర్ ప్రాంతాల్లో ఘాట్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాల్లోనూ పుష్కర పనులు కొనసాగుతాయన్నారు.భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ– ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో వచ్చే ఏడాది జూన్, జూలైలో జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాజేడు, వెంకటాపురం ప్రాంతాల్లోనూ పుష్కర ఘాట్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి, మరమ్మతు పనులు రూ.351 కోట్లతో కొనసాగుతున్నాయని, వాటిని కలెక్టర్, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని చెప్పారు. పుష్కర పనులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.భద్రాచలం కరకట్ట వద్ద సర్వీస్ రోడ్డును పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఆర్అండ్బీ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. భక్తుల కోసం స్నాన ఘాట్లు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులను పకడ్బందీగా కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో టెంపుల్ ఈఓ దామోదర్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్రెడ్డి, ఎస్ఈ మహేశ్వరరావు, డీఈ భాగ్యరాజ్ రాథోడ్, ఈఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ ఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఏలినో ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- **సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**
- **విద్య, వైద్య రంగాల సమస్యలు పరిష్కారం కోసం 31న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి**
- **సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఎలీనో ప్రభావంతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. స్థానిక ఖానాపురం హవేలీ సత్తెనపల్లి రామకృష్ణ భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతున్న పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో భాగంగా 2వ రోజు ముఖ్య అతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి రైతులు బాగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. వరి,పత్తి వెయ్యాల్సిన రైతులు ఇతర చిరుధాన్యాల పంటల వైపుకు వెళ్లారని, అక్కడ కూడా నష్టం జరుగుతుందని వారిని కూడా ఆదుకోవాలని అయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా రైతులు యూరియా సరిపడ అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు, యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవటం లేట్ అవుతుందని ఆయన అన్నారు. రైతులకు సరిపడా యూరియాను సొసైటీల ద్వారా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల్ని ప్రభుత్వం ఆదుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ విద్యా, వైద్య సంస్థలలో సర్వే నిర్వహించినట్లు, విద్య వైద్య రంగాలే కాకుండా రేషన్ షాపులో కూడా సర్వేలు నిర్వహించినట్లు అయన తెలియజేశారు. వచ్చిన సమస్య లో కొన్ని సమస్యలు స్థానికంగా అధికారులు పరిష్కరించినట్లు ఆయన తెలియజేశారు. పరిష్కారం కానీ జిల్లా వ్యాప్తంగా వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31వ తేదీన కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్. కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రం. మాదినేని రమేష్. బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, బండి పద్మ .మెరుగు సత్యనారాయణ, మడుపల్లి గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా

## నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల



**బోనకల్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ భారత హాకీకి, ప్రపంచ హాకీ చరిత్రకు మేజర్ ధ్యాన్ చంద్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆగస్టు 29, 1905న ఉత్తరప్రదేశ్లో జన్మించిన ధ్యాన్ చంద్ చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారని తెలిపారు. అనంతరం భారత సైన్యంలో చేరి హాకీ క్రీడలో తన ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు.ధ్యాన్ చంద్ రాత్రి వేళల్లో కూడా హాకీ సాధన చేసేవారని, చంద్రుని వెలుతురులో సాధన చేయడం వల్లనే ఆయనకు 'చంద్' అనే పేరు వచ్చిందని తెలిపారు. 1928, 1932, 1936 ఒలింపిక్స్లో భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి వరుసగా మూడు బంగారు పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ముఖ్యంగా 1936 బెర్లిన్ ఒలింపిక్స్లో ఆయన అద్భుతమైన ఆటతీరుతో ప్రపంచవ్యాప్తంగా భారత హాకీ ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు.హాకీ స్టిక్పై బంతిని అద్భుతంగా నియంత్రిస్తూ, అసాధారణమైన డ్రిబ్లింగ్, గోల్స్ చేసే నైపుణ్యంతో ధ్యాన్ చంద్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేవారని, అందుకే ప్రపంచం ఆయనను 'హాకీ విజార్డ్'గా గౌరవించిందని పేర్కొన్నారు. క్రీడారంగంతో పాటు భారత సైన్యంలోనూ విశేష సేవలందించిన ధ్యాన్ చంద్కు మేజర్ హోదా లభించిందని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1956లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని చెప్పారు.మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినమైన ఆగస్టు 29ను భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ధ్యాన్ చంద్ 1979 డిసెంబర్ 3న మరణించారని పేర్కొన్నారు.ప్రతిభ ఒక్కటే విజయాన్ని అందించదు. క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల, దేశభక్తి కలిసినప్పుడే గొప్ప విజయాలను సాధించగలం అనే సందేశాన్ని మేజర్ ధ్యాన్ చంద్ జీవితం మనకు అందిస్తోందని ప్రిన్సిపాల్ నళిని శ్రీ అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడలు, విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రేరియన్ మోహన్, యూడీసీ మదర్ సాహెబ్, జశ్వంత్, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ డిజిటల్ రేషన్ కార్డులు

## - దళిత సంఘాల అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



**వికారాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** కుల్కచర్ల: అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని దళిత సంఘాల అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ తెలిపారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కర్రే భరత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ విడతలవారీగా డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. అర్హత ఉన్న ఏ కుటుంబం కూడా రేషన్ కార్డు కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రక్రియ పూర్తయిన మేరకు కార్డుల పంపిణీ కొనసాగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, కుల్కచర్ల సర్పంచ్ అంజయ్య, ఎంపీవో భాస్కర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, డిజిటల్ రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బోర్గాం(పి) జెడ్పీ హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** మోపాల్ మండలం బోర్గాం( పి) గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం సందర్శించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య,అందుబాటులో ఉన్న బోధనా సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోనే ఇతర అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే అత్యధికంగా ఈ పాఠశాలలో 1120 మంది విద్యార్థిని,విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం,ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు వరించడం పట్ల కలెక్టర్ హర్షం వెలిబుచ్చారు.అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా మైదానం లేదని నిర్వాహకులు తెలుపడంతో,స్కూల్ కు ఆనుకుని ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం,గ్రంథాలయ భవనాలను కలెక్టర్ పరిశీలించారు.వీటిని సమీపంలో మరో చోటికి మార్చేందుకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా అన్నది పరిశీలించాలని,దీనివల్ల పాఠశాలకు క్రీడా మైదానం వసతి సమకూరడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు వీలవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.బడికి ఆనుకుని ఉన్న ప్రైవేట్ స్థలాన్ని సైతం కొంతమేర సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతిని సందర్శించి విద్యార్థిని,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు.ఫిజిక్స్,మ్యాథ్స్,ఆంగ్లం సబ్జెక్టులను బోధించి,పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు.సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థిని,విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడులలో నాణ్యమైన విద్యా బోధనను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.పిల్లలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా బయటి ప్రపంచానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కూడా కల్పించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు.ఏకాగ్రతతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్,మోపాల్ తహసిల్దార్ రేఖ,ఎం.ఈ.ఓ సాయిలు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు.

# నీట్ (పీజీ) పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** నీట్(పీ.జీ) పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానుండగా,అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్,మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి నిశిత పరిశీలన జరిపారు.పరీక్షా కేంద్రాల్లో సరిపడా కంపూటర్లు,సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు,ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు.విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని,పరీక్షా కేంద్రాలలో తాగునీరు,వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు,లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నీట్(పీ.జీ) పరీక్ష కొనసాగుతుందని,అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు,ఆర్డీఓ రాజేంద్రకుమార్,డీ.ఈ.ఓ అశోక్,డీ.ఐ.ఈ.ఓ రవికుమార్,డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ,ఏ.సీ.పీ ప్రకాశ్,తహసిల్దార్లు వినయ్ కుమార్,హరికిషోర్,కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు ఉన్నారు.

# మేయర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్



**నిజామాబాద్, ఆగస్ట్ 29, నేటి శుభోదయ :** నగర మేయర్ కూరగాయల ఉమారాణి తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మేయర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,మనో ధైర్యాన్ని ఇచ్చారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,మఠం పవన్,పసునూరి రాము,జగదీష్ కులకర్ణి,ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రామడుగులో వైద్య శిబిరం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ,ఆగస్టు 29,నేటి శుభోదయ :** సిరికొండ మండలం రామడుగు గ్రామపంచాయతీలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్యులు, సిబ్బంది పాల్గొని గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమన్, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి

- హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. పాల్గొన్న వికారాబాద్ విద్యార్థులు



**వికారాబాద్ ఆగస్టు 29, నేటి శుభోదయ** హైదరాబాద్: పాలిటెక్నిక్ విద్యను పేద విద్యార్థులకు దూరం చేసేలా ఉన్న జీవో నంబర్ 97ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన పాలిటెక్నిక్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వికారాబాద్‌కు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు ఆదర్శ్ ఎం. షాజీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం–2020 విధానాలను అమలు చేస్తూ పాలిటెక్నిక్ విద్యను పేదలకు దూరం చేసేందుకు, అభివృద్ధి పేరుతో విద్యా రంగాన్ని ప్రైవేటీకరించేందుకు జీవో నంబర్ 97ను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ జీవో ద్వారా శక్తి పథకం పేరుతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శక్తి పథకాన్ని అమలు చేయకుండా పాలిటెక్నిక్ విద్యను ఎస్‌బీటెట్ ఆధ్వర్యంలోనే కొనసాగిస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమ్మేళనంలో వివిధ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులతో పాటు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తెలుగును కాపాడుకోవడం మనందరి బాధ్యత

## : త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి

- తెలుగు భాషా వికాసానికి సాంకేతికత తోడవ్వాలి
- భాషా వ్యాప్తికి తెలుగు విశ్వవిద్యాలయం చేస్తున్నకృషి అభినందనీయం
- మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారానికి టి.వి. శ్రీనివాస్ అర్హులు









**హైదరాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** తెలుగు భాషా వికాసానికి ఆధునిక సాంకేతికత తోడవ్వాలని, స్వచ్ఛమైన తెలుగును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి అన్నారు.నాంపల్లిలోని ఆడిటోరియంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్ర అసోసియేషన్, పుణె గౌరవ సలహాదారు టి.వి. శ్రీనివాస్కు మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాన్ని అందజేశారు.ముందుగా అందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, మండలి వెంకట కృష్ణారావు గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడని గుర్తు చేసుకున్నారు.విశ్వవిద్యాలయం ప్రత్యేక కార్యక్రమాలు అభినందనీయంతెలుగు భాషతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, నృత్యాలు, జానపద కళలు, డప్పు కళారూపాలకు ప్రాధాన్యం ఇస్తూ తెలుగు విశ్వవిద్యాలయం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇంద్రసేనా రెడ్డి అన్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల్లో తెలుగు భాష వ్యాప్తికి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ప్రశంసించారు. అయితే సాంకేతికత వినియోగంలో తెలుగు విశ్వవిద్యాలయం ఇంకా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు.తరగతి బోధన కేవలం బట్టీపట్టే విధానంలో కాకుండా, విద్యార్థులకు అనుభవపూర్వకంగా ఉండేలా బోధనా విధానాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.ఇంగ్లిషు పదాలు లేని తెలుగుపై పోటీలు నిర్వహించాలిటి.వి. శ్రీనివాస్ ప్రసంగంలో చాలా తక్కువ ఇంగ్లిషు పదాలు మాత్రమే ఉపయోగించారని గవర్నర్ ప్రశంసించారు. స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడే వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పోటీలు నిర్వహించాలని సూచించారు.ఇతర భాషల పదాలు ఉపయోగించకుండా కొన్ని నిమిషాల పాటు తెలుగులో మాట్లాడేలా పోటీలు నిర్వహిస్తే భాషపై అవగాహన, ఆసక్తి పెరుగుతుందని అన్నారు. స్వచ్ఛమైన తెలుగును మాట్లాడుతున్నందుకే టి.వి. శ్రీనివాస్ ఈ పురస్కారానికి అర్హులయ్యారని పేర్కొన్నారు.తెలుగుకు తగ్గుతున్న ప్రాముఖ్యతపై ఆందోళనగతంలో తమ భాష, సంస్కృతిని కాపాడుకోవాలనే ఆలోచన బలంగా ఉండేదని, ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఆ పరిస్థితి తగ్గుతోందని గవర్నర్ ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ నుంచి సూరత్, ముంబై, పుణె వంటి ప్రాంతాలకు వెళ్లిన తెలుగు ప్రజలు అక్కడ తెలుగు పాఠశాలలను ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు. అయితే స్థానిక భాషలకు తప్పనిసరి ప్రాధాన్యం ఇవ్వడం వంటి పరిస్థితుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో తెలుగు భాషకు ప్రాముఖ్యత తగ్గుతోందని పేర్కొన్నారు.ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం అవసరంవిద్యార్థులకు ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, అధ్యయన సందర్భాల పరిశీలన, పారిశ్రామిక శిక్షణ వంటి ఆధునిక విద్యా విధానాలను తెలుగు విశ్వవిద్యాలయం అనుసరించాలని సూచించారు.విద్య కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, అనుభవం మరియు నైపుణ్యాలను అందించేలా ఉండాలని అన్నారు. డిజిటల్ విద్య ప్రాముఖ్యతను గుర్తించాలని పేర్కొన్నారు.అయితే కృత్రిమ మేధస్సు చెప్పే ప్రతి సమాచారం వంద శాతం సరైనదనే భావన సరికాదని హెచ్చరించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు మానవ విజ్ఞానం, పరిశీలన కూడా అవసరమని తెలిపారు.తెలుగు విశ్వవిద్యాలయానికి అభినందనలు: టి.వి. శ్రీనివాస్పురస్కార గ్రహీత టి.వి. శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి తరానికి, రాబోయే తరాలకు తెలుగు భాష, సంస్కృతి, వాటి మహోన్నత వైభవాన్ని పరిచయం చేస్తున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయాన్ని అభినందించారు.తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనను తెలుగు మాధ్యమంలో చదివించిన తల్లిదండ్రులకు, నానమ్మకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. తమ ఇంట్లో ఎప్పుడూ చక్కటి తెలుగు వాతావరణం ఉండేదని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు వ్యవహరించారు. గౌరవ అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులు డా. మండలి బుద్ధప్రసాద్, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి పాల్గొన్నారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు స్వాగతోపన్యాసం చేయగా, డైరెక్టర్ ఆచార్య బి.హెచ్. పద్మప్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సొసైటీపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## - చట్టపరమైన చర్యలకు వెనుకాడం... చైర్మన్ మాదేశి పద్మ




**మంథని, ఆగష్టు-29, నేటి శుభోదయ :** మంథనిలో కొనసాగుతున్న మదర్ థెరిస్సా సహకార సమైక్య పొదుపు సంఘంపై నామని హరీష్ చేసిన ఆరోపణలను సొసైటీ చైర్మన్ మాదేశి పద్మ తీవ్రంగా ఖండించారు. శనివారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ (డబ్ల్యుజే)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాదేశి పద్మ మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా సొసైటీ మహిళలకు అమ్మలాంటిదని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు. నామని హరీష్ తల్లి గౌరమ్మ సొసైటీ నుంచి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించాలని పలుమార్లు కోరినప్పటికీ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రుణం చెల్లించకుండా ఉండేందుకు సొసైటీపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.హరీష్ ఆరోపించినట్లుగా అధిక వడ్డీలు, వడ్డీపై వడ్డీలు వసూలు చేస్తున్నామన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సొసైటీకి సంబంధించిన ప్రతి లావాదేవీని రిజిస్టర్లలో నమోదు చేస్తున్నామని, 2022 నుంచి తమ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సొసైటీ కార్యకలాపాలపై ఏవైనా సందేహాలు ఉంటే కార్యాలయానికి వచ్చి సంబంధిత రికార్డులను పరిశీలించి నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే హరీష్ కోరిన సమాచారాన్ని సొసైటీ లెటర్‌హెడ్‌పై అధికారికంగా అందజేశామని గుర్తుచేశారు.నిజాయితీగా వ్యవహరించాలనుకుంటే తన తల్లి తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించి సొసైటీ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు సహకరించాలని పద్మ కోరారు. సొసైటీని రచ్చకీడ్చేలా, అప్రతిష్టపాలు చేసేలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. బ్లాక్‌మెయిల్ లేదా బెదిరింపులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు.సొసైటీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలకు సంబంధించిన పూర్తి సమాచారం రిజిస్టర్లలో నమోదు చేసి ఉందని మేనేజర్ మేకల మల్లేశం తెలిపారు.ఈవిలేకరుల సమావేశంలో డైరెక్టర్లు నామని సుగుణ, తాత మధునమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి , పుల్లె రాజేశ్వరి, కొండి అనసూర్య, కటుకూరి శోభ, మాడం రమాదేవి, మాచీడి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# సింగరేణిలో హామీల అమలు ఎక్కడ?

- గుర్తింపు సంఘాలపై టీబీజీకేఎస్ తీవ్ర విమర్శలు
- ఎన్నికల వేళ కొత్త జిమ్మిక్కులు..
- కార్మిక సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నోటీసులా?
- సెప్టెంబర్‌లోగా లాభాలు ప్రకటించి 40 శాతం వాటా ఇవ్వాలి: కాపు కృష్ణ.




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాలు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిమ్మిక్కులకు పాల్పడుతున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెంలోని టీబీజీకేఎస్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐఎన్‌టీయూసీ 36, ఏఐటీయూసీ 48 హామీలు ఇచ్చినా.. రెండేళ్ల ఎనిమిది నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపించడంతో కార్మికులను ఆకట్టుకునేందుకు కొత్త ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు.టీబీజీకేఎస్ హయాంలో ప్రతి రెండు నెలలకు వైద్య బోర్డులు నిర్వహించి, అనర్హత కేసుల్లో 80–90 శాతం వరకు పరిష్కారం చూపడంతోపాటు సుమారు 14 వేల మందికి వారసత్వ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ప్రస్తుతం వైద్య బోర్డులు పరిమితంగా నిర్వహిస్తూ, అనర్హత కేసుల్లో 10–15 శాతం మాత్రమే పరిష్కారం చూపుతున్నారని విమర్శించారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రోడ్డెక్కి ఆందోళనలు, నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జేఏఈటీల ప్రమోషన్ల కోసం కూడా నిరాహార దీక్షలు చేయడం సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని పరిస్థితి అని పేర్కొన్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఏఐటీయూసీ ఆర్‌ఎల్‌సీకి సమ్మె నోటీసు ఇచ్చిందని, ఇది కార్మిక సమస్యల పరిష్కారం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణాలు, మారుపేర్ల సమస్య పరిష్కారం, ఆదాయపు పన్ను రద్దు వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమం, మారుపేర్ల సమస్యతో పాటు పెండింగ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లోగా సింగరేణి లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ఇవ్వాలని కాపు కృష్ణ కోరారు. సంస్థకు లాభాలు కార్మికుల శ్రమతోనే వస్తున్నందున వారికి న్యాయమైన వాటా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు.సమావేశంలో కుమ్మరి శ్రీనివాస్‌రావు, రాజశేఖర్, కె. విజయ్‌కుమార్, కంచర్ల శ్రీనివాస్, మారపాక తిరుపతి, రవి వర్మ, సూర్యనారాయణ, ఎన్. వెంకటరెడ్డి, ఎన్. శంకర్, శ్రవణ్, జి. దేవాసింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య శిబిరం, యోగ అవగాహనా సదస్సు..



**నిజామాబాద్, ఆగస్ట్ 29, నేటి శుభోదయ :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాల నిజామాబాదు ఆధ్వర్యంలో శనివారం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ దుబ్బలో విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం,యోగ అవగాహనా సదస్సు నిర్వహించినట్లు జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ జె.గంగా దాస్ తెలిపారు.ఈ శిబిరంలో వర్షాకాలంలో వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,దిన చర్య,రుతు చర్య,సీజనల్ వ్యాధుల గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఔషధములు పంపిణీ చేసినట్లు తెలిపారు.యోగ వైద్యులు డాక్టర్ తిరుపతి విద్యార్థిని విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతలు ప్రాణాయామం,ధ్యానంల గురుంచి వివరించారు.ఈ శిబిరంలో ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీనివాస్,ఆయుష్ ఫార్మా సిస్ట్ పురుషోత్తం,ఆయుష్ సిబ్బంది రమేష్ బిక్షపతి ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.నేత కు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డు -2026 ప్రధానం



**నిజామాబాద్, ఆగస్ట్ 29, నేటి శుభోదయ :** తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.ఆర్.నేత కు జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డు 2026★ను శాలువా,పూలమాల,జ్ఞాపిక,ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారని ఈ అవార్డు నీ తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రో.జి.బలకిస్తా రెడ్డి,వైస్ చైర్మన్ ప్రో.పురుషోత్తం బహుకరించారని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ★తెలంగాణ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్.నేత (డా.బోర్లకుంట రాజయ్య నేత) 2004 లో B.P.Ed,2007 సంవత్సరంలో M.PEd,2010 లో పీజీ డిప్లమా ఇన్ హెల్త్ ఫిట్నెస్,లైఫ్ స్టైల్ మేనేజ్మెంట్ (HCU) 2013 సంవత్సరంలో M.Phil ఫిజికల్ ఎడ్యుకేషన్ లో, 2021 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి Ph.D (ఫిజికల్ ఎడ్యుకేషన్ )పట్టా ను పొందారు.ఈ సందర్భంగా డాక్టర్ నేత కు వర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.యాదగిరి రావు,రిజిస్ట్రార్ ఆచార్య యం.యాదగిరిలు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# క్రీడా స్ఫూర్తితో కదిలిన త్రివేణి




**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** ఉత్సాహంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలుఖమ్మం, ఆగస్టు 29: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖలో క్రీడా స్ఫూర్తితో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు.క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు స్కూల్ సెల్యూట్‌తో గౌరవం చాటారు. అనంతరం భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శాంతికి ప్రతీకగా పావురాలు, బెలూన్లను విడుదల చేశారు.డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ తమ ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. “ఆడుదాం.. ఎదుగుదాం.. గెలుద్దాం” అనే స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- [redacted]



మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి, పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు.నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో క్రీడా దినోత్సవం



**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** భారత హాకీ దిగ్గజం, "హాకీ విజార్డ్ " మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు, స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన భాగం అని, ఆటలు శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యన్నే కాకుండా క్రమశిక్షణని, నాయకత్వ లక్షణాలు, ఓటమిని కూడా సమయస్ఫూర్తిగా అంగీకరించే అనుభవాన్ని నేర్పుతాయని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా సేవలను, దేశానిక ఆయన అందించిన క్రీడా స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యావనందిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , ఆగస్టు 29, నేటి శుభోదయ :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దీపా నరేందర్, ఉప సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.కార్యక్రమంలో భాగంగా తొలుత ఎస్ఐఆర్ నోటీసులను లబ్దిదారులకు అందజేసిన అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులను ముద్రించి అందజేయడం శుభపరిణామమని పలువురు నాయకులు పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీ హైమద్, కారోబార్, జీపీఓ లింబాద్రి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, వీడీసీ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘం శరణం గచ్ఛామి నాటకం విజయవంతం చేయండి

### : రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం బాబురావు



**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :**
ఈనెల 31 ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కలక్షత్రములో సాయంత్రం 6:30 గంటలకు జరగనున్న సంఘం శరణం గచ్ఛామి నాటకం అంబేద్కర్ వాదులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హెచ్ ఆర్ సి సి ఐ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం బాబురావు శనివారం విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ మహనీయుడు యొక్క ఆశయం లక్ష్యాలపై జరగనున్న నాటకం చాలా ప్రాముఖ్యత కోరుకున్నదని అంబేద్కర్ వాదులు భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి పౌరులు ప్రజలు ప్రజాస్వామ్యత వాదలు అన్ని వర్గాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై నాటకం విజయవంతం చేయాలని కోరారు. ఈ నాటకం ఇప్పటివరకు ఎనిమిది వందల ముప్పై నాలుగు పూర్తికాగా, ఈ నాటకం 835 వా నాటకంగా జరగనున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసే విధంగా అంబేద్కర్ వాదులు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. 31 నుంచి సెప్టెంబర్ రెండో తేదీ వరకు దేవేందర్ సామాజిక చైతన్య నాటక ఉత్సవాలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. ఇందులో భాగంగా 31న సంఘం శరణం గచ్ఛామి నాటకం అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలపై జరుగుతుందని వారు పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న సత్యశోధన నాటకం మహాత్మ జ్యోతిరావు పూలే మహాత్మా సావిత్రిబాయి పూలే జీవిత ఆశయాలు లక్ష్యాలపై నాటకం, రెండున బుద్ధునితో నా ప్రయాణం బుద్ధుని బాటలో నా ప్రయాణం అనే అంబేద్కర్ ఆలోచన ప్రయాణం ఆవిష్కరించే నాటకం జరుగుతాయని వారు తెలియజేశారు. సామాజిక న్యాయ శ్రేయోభిలాషులు, ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల సహకారంతో ఈ మహత్తర మహనీయుల యొక్క నాటకాలు ప్రదర్శించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కూడా ఈ నాటక మహోత్సవాలను ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు అంబేద్కర్ వాదులకు తెలియజేసి ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహేందర్ రాజు గారికి కన్నీటి వీడ్కోలు.. పార్థివదేహానికి నివాళులర్పించిన

### - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.



**గడ్డి అన్నారం,ఆగస్టు29 ,నేటి శుభోదయ :**
భారతీయ జనతా పార్టీ గడ్డిఅన్నారం డివిజన్ ఎస్.సి మోర్చా అధ్యక్షులు శ్రీ మహేందర్ రాజు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మహేందర్ రాజు గారి పార్థివదేహాన్ని సందర్శించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహేందర్ రాజు గారికి తుది వీడ్కోలు పలికేందుకు నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజన్న ఎప్పుడూ నాతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ, పార్టీ కార్యక్రమాలు మరియు గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధి అంశాలపై చురుగ్గా చర్చించేవారు. ఆయన లేరనే వార్త ఎంతో బాధ కలిగించింది. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, ప్రజల పట్ల ఆయనకున్న సేవాభావం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. రాజన్న మృతి భారతీయ జనతా పార్టీకి, గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు.మహేందర్ రాజు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## స్థానిక సమస్యలపై ఆగస్టు 31న మండల కేంద్రాలలో ధర్నాలు జయప్రదం చేయండి.

- **సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి , ఆగస్టు 29, నేటి శుభోదయ :**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సదాశివపేట్ లో సిపిఎం కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదాశివపేట్ లో పేదలు అద్దెలు కట్టలేక అవస్థలుపడుతున్నారని అన్నారు. 260సర్వే నంబర్ లోని ప్రభుత్వం భూమి లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు కేరళ రాష్టం మాదిరి రేషన్ షాప్ ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యా, వైద్యం ఫ్రీగా అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలనీ అన్నారు.సూదులు, మందులు,కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పేదలు నివసించే కాలనీలలో డ్రైనేజీ, రోడ్లు, వీదిలైట్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. స్థానిక సమస్యల



పరిష్కారం కొరకు ఆగస్టు 31న జరిగే ధర్నా లో ప్రజలు అధిక సంఖ్యలో పాలొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్, నాయకులు రమేష్ గౌడ్,గోపాల్,శ్రీనివాస్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## 13 కోట్ల సహారా బాధితులకు వెంటనే పేమెంట్లు చెల్లించాలి

### - రాష్ట్ర అధ్యక్షులు వి. బాలయ్య డిమాండ్

**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
దేశవ్యాప్తంగా సహారా సంస్థలో పొదుపు చేసిన 13 కోట్ల మంది బాధితులకు వారి డిపాజిట్ సొమ్మును వెంటనే చెల్లించాలని రాష్ట్ర అధ్యక్షులు వి. బాలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును ఇల్లు నిర్మించుకోవడానికి, పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, వృద్ధాప్య అవసరాలకు ఉపయోగపడుతుందనే ఆశతో సహారా సంస్థలో పొదుపు చేశారని అన్నారు. అయితే సంస్థలో ఏర్పడిన పరిస్థితులతో ఖాతాదారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో కేసు పేరుతో ఏళ్ల తరబడి కాలయాపన జరుగుతోందని, దీనివల్ల ఖాతాదారులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా బాధితులు అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చూపడంలో విఫలమైందని విమర్శించారు.సహారా సంస్థ ఆస్తులను ఖాతాదారుల ప్రయోజనాల కోసం ఉపయోగించి, బాధితులకు వారి డబ్బు తిరిగి అందేలా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు తగిన చర్యలు తీసుకోవాలని వి. బాలయ్య డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ,



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. లక్షలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. సహారా బాధితులందరూ ఐక్యంగా పోరాడి తమ న్యాయమైన డబ్బును సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## క్రీడలతో యువతలో ప్రతిభకు పదును.. ఆరోగ్యకర సమాజానికి బాటలు

- **ప్రతి మండలం నుంచి క్రీడా బృందాలను తీర్చిదిద్దాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ఆగస్టు 29, నేటి శుభోదయ :**
వికారాబాద్: యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గత రెండు సంవత్సరాలుగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని స్పీకర్ తెలిపారు. తాను కూడా గతంలో బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయిలో ఆడినట్లు గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా నుంచి అన్ని జిల్లాలపై విజయం సాధించి ఫుట్‌బాల్ నేషనల్ టీమ్ స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు బెంగళూరుకు వెళ్తున్న ఫుట్‌బాల్ జట్టు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ధ్యాన్‌చంద్ దేశానికి హాకీలో గొప్ప గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. క్రీడాకారులు మండల, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. మీరాజ్ చోప్రా, పీవీ సింధు వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని వివిధ క్రీడా విభాగాల్లో రాణించాలని సూచించారు.ప్రతి మండలం నుంచి క్రీడా బృందాలను తయారు చేయడంతో పాటు విద్యార్థులు ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం చేయాలని కలెక్టర్ సూచించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించవచ్చన్నారు. ప్రతి యువకుడు క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానని తెలిపారు. క్రీడలే ఆరోగ్యానికి పునాది.. ప్రతిభకు సరైన వేదిక కల్పిద్దాం అని





పిలుపునిచ్చారు.అనంతరం వివిధ క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘనీ, డీవైఎస్ఓ నర్సింలు, డీఎస్పీ అంజయ్య, ఏఐసీసీ ఫుట్‌బాల్ చైర్మన్ సంతోష్, ఎంపీడీవో వినయ్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేస్తేనే మంచి అధికారిగా గుర్తింపు

**- కుల్కచర్ల ఎంఈఓ హబీబ్ అహ్మద్ పదవీ విరమణ సభలో ప్రజాప్రతినిధులు, అధికారులు**



**వికారాబాద్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో ప్రజలకు మేలు చేసేలా పనిచేస్తేనే మంచి అధికారిగా గుర్తింపు లభిస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఎంఈఓగా, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన హబీబ్ అహ్మద్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు.గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హబీబ్ అహ్మద్ చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. తాను విద్యనభ్యసించిన కుల్కచర్ల బాలుర ఉన్నత పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించడం విశేషమన్నారు. అనంతరం అదే మండలానికి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు.ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓగా వివిధ హోదాల్లో నిజాయితీగా సేవలందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు, ఉత్తమ అధికారి అవార్డులు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనమన్నారు. విధుల్లో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిబద్ధతతో పనిచేస్తూ మంచి అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు ఎంఈఓలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, మైనార్టీ సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో మారిషస్ మంత్రి భేటీ

**మంథని, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
మారిషస్ పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ మంత్రి లుచ్‌మనన్ పెంతియా శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును [redacted]
భేటీలో పరిపాలన, టూరి [redacted]
టెక్నాలజీస్, నైపుణ్యాభివృ [redacted]
గాణ – మారిషస్' మధ్య [redacted]
బలోపేతం చేసేందుకు [redacted]
ఇరువురు ప్రధానంగా చ [redacted]
రంగాల్లో అభివృద్ధి పథంలో [redacted]
తమ దేశం అత్యంత నమ్మ [redacted]
దని ఈ సందర్భంగా మారి [redacted]
పేర్కొన్నారు. మారిషస్ [redacted]
పెంచేందుకు, ఆధునిక ప [redacted]
ఇచ్చేందుకు సహకరించాల [redacted]
అలాగే... రాష్ట్రంలోని ఎంసీ [redacted]
యూనివర్సిటీ, ఇతర ప్రమ [redacted]
దుకు తమ ప్రభుత్వం ఆసక్తి [redacted]
మారిషస్ కు సహాయ సహ [redacted]
ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డిసెంబర్ 7,8 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026"లో పాల్గొనాలని మంత్రి లుచ్‌మనన్ పెంతియాను ఆహ్వానించారు. సమావేశంలో సెక్రటరీ ఫర్ పబ్లిక్ సర్వీస్ దేవేంద్ర గోపాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్ (ఏఐపీఎస్ఐ) బోర్డ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నికోలస్ రాగోడూ , ఏఐపీఎస్ఐ రిజిస్ట్రార్ డా. రమేష్ దుర్బరీ, ఎంఈఏ బ్రాంచ్ సెక్రటేరియట్ హెడ్మాధవ్ ఆర్. సుల్ఫులే, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీఈఅండ్ సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.





# బిజెపిని గద్దె దించడంతోనే దేశానికి రక్ష

- **మార్పు కోసం సిపిఐ ఉద్యమం**
- **సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో మహా ర్యాలీ**
- **సిపిఐ నేత బాగం**




**ఖమ్మం, ఆగస్టు 29 , నేటి శుభోదయ :**
బిజెపిని గద్దె దించడం ద్వారా మాత్రమే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు తెలిపారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు దేశ ప్రజలను కులం, మతం పేర దేశ ప్రజలను విభజించి లబ్ధి పొందాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదలు మరింత పేదలు అవుతున్నార న్నారు. నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అన్న బిజెపి ప్రచారంలో వాస్తవం లేదని దేశ సంపద అది కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందన్నారు. శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, సామాన్యులు బతికే పరిస్థితి లేదని హేమంతరావు తెలిపారు. కేవలం కార్పొరేట్ల కోసమే పాలన సాగుతున్న నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశ సంపద కొందరి వ్యక్తులకు దారాదత్తం చేస్తున్న నేపథ్యంలో సిపిఐ బద్లావ్ జరూరీ పైపేరుతో ఆందోళన చేపట్టిందని సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో మహా ర్యాలీ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ర్యాలీ అనంతరం రాంలీల మైదానంలో సభ జరుగుతుందని ఆయన తెలిపారు. దేశ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు ఇప్పటికే ఢిల్లీ చేరుకుంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే లౌకికవాదం, ప్రభుత్వ రంగ సంస్థలు కనుమరుగవుతాయన్నారు. నిరుద్యోగం పెరిగి దేశంలో అశాంతి ప్రబలుతుందని హేమంతరావు స్పష్టం చేశారు. సిపిఐ దేశ భవిష్యత్తు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్పు కోసం ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇప్పటికైనా హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐజిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# శానిటేషన్ ట్రాక్టర్లకు ఫ్యూయల్ సెన్సార్ల ఏర్పాటు





**ఖమ్మం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ వాహనాల ఇంధన వినియోగంపై పారదర్శకత, సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం ఫ్యూయల్ సెన్సార్లను ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే 30 శానిటేషన్ వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్లను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం మిగిలిన అన్ని శానిటేషన్ వాహనాలకు కూడా ఫ్యూయల్ సెన్సార్లను అమర్చే ప్రక్రియను చేపట్టారు.ఫ్యూయల్ సెన్సార్ల ద్వారా వాహనాల్లో వినియోగించే డీజిల్ పరిమాణాన్ని పర్యవేక్షించడంతో పాటు, ఇంధన వృథాను అరికట్టడం, వాహనాల వినియోగంలో పారదర్శకతను పెంపొందించడం సాధ్యమవుతుంది.నగర పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శానిటేషన్ వాహనాల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# మున్నేరులో చెత్త వేసేందుకు వచ్చిన ప్రైవేట్ ట్రాక్టర్‌కు రూ 2,000 పెనాల్టీ




**ఖమ్మం, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ ప్రకాష్‌నగర్ మున్నేరు బ్రిడ్జి సమీపంలో మున్నేరులో చెత్త వేసేందుకు వచ్చిన ప్రైవేట్ ట్రాక్టర్‌ను శానిటేషన్ సిబ్బంది పట్టుకున్నారు.ప్రైవేట్ ట్రాక్టర్ గ్యారేజ్ తో మున్నేరు ప్రాంతానికి చెత్త తరలించి వేసేందుకు వచ్చినట్లు గుర్తించిన అధికారులు, నిబంధనల ఉల్లంఘించినందుకు గాను సంబంధించి ట్రాక్టర్కు రూ 2,000 పెనాల్టీ విధించారు.

# రోమిక్ హౌస్ ఆఫ్ ఫ్లేవర్స్ గ్రాండ్ ఓపెనింగ్.

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులు మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం.**



**ఉప్పల్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఉప్పల్ నియోజక వర్గ ప్రజలకు మరిన్ని రుచుల విందును అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన "రోమిక్ – హౌస్ ఆఫ్ ఫ్లేవర్స్" రెస్టారెంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఉప్పల్ మెయిన్ రోడ్డులోని ఎన్ఎస్ఎల్ అరీనా NSL Arena ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌లో బిర్యానీ, చైనీస్, ఇండియన్, తందూరి తదితర విభిన్న రుచులను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో రెస్టారెంట్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రెస్టారెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలపై కదం తొక్కాలే...

- 1000 రోజుల దగాపై బీఆర్ఎస్ సమరభేరి మ్రోగించాలే
- సెప్టెంబర్ 02 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపు

**మంథని, ఆగస్టు 29, నేటి శుభోదయ :** అనేక హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కదం తొక్కాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి ప్రతి మండల కేంద్రంలో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు , 420 హామీలిచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆయన తెలిపారు.అధికారంలోని వచ్చి వేయి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన వివరించారు. ఓట్ల కోసం ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చారని, ఆ బాకీ కార్డులతో నిరసన కార్య క్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసాలను



ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుని చ్చారని, కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలను ప్రతి నియోజకవర్గంలోని గల్లీ గల్లీలో ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. వారం రోజుల పాటు ప్రతి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి బీఆర్ఎస్ సమరభేరిని మ్రోగించాలని ఆయన ఈసందర్భంగా పిలుపుని చ్చారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**తలకొండపల్లి, ఆగస్టు 29, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలోని అక్షర స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు.వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డి.మోహన్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.గ్రాం థిక భాషా దాస్యం నుంచి తెలుగును విముక్తి చేసి, ప్రజల రోజువారీ వ్యావహారిక భాషకు పట్టం కట్టిన మహనీయుడు గిడుగు అని కొనియాడారు.విద్యార్థులకు అర్థమయ్యే సరళ మైన భాషలోనే బోధన సాగాలని ఆయన చేసిన పోరాటం తెలుగు చరిత్రలో నిలిచిపోతుందన్నారు.గిరిజన భాషల పరిర క్షణకు కూడా ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు.తె లుగు భాషను కేవలం ఒక సబ్జెక్టుగా కాకుండా మన



సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా భావించాలని విద్యా ర్థులకు సూచించారు.మాతృభాషను కాపాడుకుని,భావితరా లకు సజీవంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అఖిల,రాధిక, స్వాతి,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణకాంత్, దీప్తి, మమత, లక్ష్మి , ఉమాదేవి, స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ధృతిక, పరమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పాదయాత్రకు బోనకల్లో అపూర్వ స్పందన

**- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మాజీ జడ్పీటీసీ బానోతు కొండ డిమాండ్**

**బోనకల్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు చేపట్టిన పాదయాత్రకు బోనకల్ మండల కేంద్రంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకురా వడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని మాజీ జడ్పీటీసీ బానోతు కొండ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజల కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, ప్రజల గొంతుకగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, నిత్యం కష్టప డుతూ జీవనోపాధిని కొనసాగిస్తూనే ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను చేరవేయడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినం దనీయమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.జర్నలిస్టుల



ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం అండగా నిలవాలని బానోతు కొండ కోరారు.జర్నలిస్టులు చేపట్టిన పాదయాత్రకు బోనకల్‌లో లభించిన స్పందన వారి డిమాండ్లకు ప్రజల మద్దతును తెలియజేస్తోందన్నారు.

# భద్రాచలం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు.

- రికార్డులు పరిశీలించిన డీఎస్పీ..
- క్రమశిక్షణ, మర్యాద పూర్వక వైఖరికి సూచనలు..

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29 , నేటి శుభోదయ :** ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలను డీఎస్పీ శనివారం నిర్వహిం చారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలు, కిట్ ఆర్టికల్స్, యూనిఫాం, సిబ్బంది టర్న్‌అవుట్‌ను పరిశీలించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపా లన, వృత్తిపరమైన నిబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్లు, కీలక రికార్డులు, దస్త్రాలను పరిశీ లించి పెండింగ్ కేసులు, ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. వాహనదా రులు, ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనల అమలుతోపాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి ప్రజలకు అందు బాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు అధి కారులు, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఐటిడిఏ భద్రాచలం జిల్లా స్థాయి క్రీడా పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న ఖమ్మం జిల్లా క్రీడాకారులు.



**ఏన్కూర్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఐటిడిఏ భద్రాచలంలో జ రిగిన టువ ంటి ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి గిరిజన ఉద్యోగులు ఉపాధ్యా యులు ఖమ్మం జిల్లా నుండి 29,30 తారీఖులో జరుగుతున్నాయి. వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాట్మెంటను ఉమెన్ చెస్, క్యారమ్స్, టెన్నికాయిడ్ పోటీలలో ఖమ్మం జిల్లా క్రీడాకారులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఖమ్మం జిల్లా క్రీడాకారులతో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గ్రూప్ ఫోటో దిగి ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను అభినందిం చారు. ఉపాధ్యాయులు క్రీడా స్ఫూర్తితో ఈ రెండు రోజులు చక్కగా పాల్గొ నాలన్నారు.ఈ పోటీలు పాల్వంచ కిన్నెరసాని స్పోర్ట్స్ క్రీడా మైదానంలో జరిగాయి.ఈ పోటీలో ఖమ్మం జిల్లా నుండి ఏసీఎంఓ ఎల్.రాములు, పీడీలు ఎన్.శంకర్రావు, బి.సక్రాం,జె.రా మారావు, సుస్మిత, సతీష్,క్రీడాకారుల డిఎస్. నాగేశ్వరరావు, బి. రాందాస్, రమేష్, నామాల శ్రీనివాస్,జె. శ్రీనివాస్,జి.భారతి, అశ్విని, ఎం శివ, ఏ.సేన, జి.నాగేశ్వరరావు మోహన్, కిషన్, కృష్ణ, వీరన్న, జె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కీలక సమీక్ష



**రాజేంద్రనగర్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారు లతో కీలక సమీక్ష నిర్వ హించారు. రాజేంద్రన గర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈరోజు ఉదయం తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఉన్నతాధికారు లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధి లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, మౌలిక సదుపాయాల కల్పన, పంపిణీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. అర్హులైన పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రాజేంద్రనగర్ ఉప కమిషనర్ సురేందర్, అత్తాపూర్ ఉప కమిషనర్ మల్లయ్య, నార్సింగి సర్కిల్ ఉప కమిషనర్ లక్ష్మారెడ్డి, శంషాబాద్ ఉప కమిషనర్ సుమన్ రావు, గృహ నిర్మాణ ప్రాజెక్టు సంచాలకులు చెంబె నాయక్ తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నిర్మలా జ్యోతి పదవి విరమణ



**రాజేంద్రనగర్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నిర్మలా జ్యోతి ప్రధానోపాధ్యా యురాలి పదవి విరమణ కార్యక్రమం శనివారం రోజు గ్రాండ్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యా యులు అనిత అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ నిర్మల జ్యోతి సేవలను కొనియాడుతూ జాతీయ స్థాయిలో హైదర్గూడా ప్రాథమిక పాఠశాల ఎంపిక అయ్యేలా కృషి చేసినందులకు అభి నందించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండల విద్యాధికారి ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచయ్య, అత్తాపూర్ సముదాయ బాధ్యులు ప్రధానోపాధ్యాయులు రజియా బేగం, జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా అధ్యక్షులు జనార్దన్ చారి, మండల శాఖ అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, యాదగిరి, మహేష్, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదల కోసం బీజేపీ నిరాహార దీక్ష




**రాజేంద్రనగర్, ఆగస్టు 29, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజ కవర్గం పరిధిలోని శంషాబాద్ డివిజన్ చౌరస్తాలో రాష్ట్ర బీజేపీ శాఖ చేపట్టిన ఫీజు బకాయి, బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా శనివారం బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేష్ యాదవ్, శ్రీధర్, మల్లారెడ్డి, మమత, బొక్క బాల్ రెడ్డి, వెంకయ్య, సేవెల్ల మహేందర్, అంజన్ కుమార్, అభినవ్ గౌడ్, బతుకు శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వంశీ యాదవ్, నిరుడు శేఖర్, పవన్ సాయి, నాగేష్, రవికాంత్, వెంకటేష్, సందీప్, జనార్ధన్, పాండు యాదవ్, వీరేందర్, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా, మున్సిపాలిటీ, డివిజన్ నాయకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కొమ్ము ఊశయ్య ఇంట్లో రాఖీ పౌర్ణమి సందడి

- ప్రేమానురాగాలు.. ఆత్మీయ అనుబంధాలు.. భావోద్వేగాల నడుమ కన్నుల పండుగగా రక్షాబంధన్ వేడుకలు





**కేసముద్రం, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణ కేంద్రంలోని చైతన్యనగర్ కాలనీలో గల కీ.శే. కొమ్ము ఊశయ్య గృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఆహ్లాదకరంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరి ప్రేమ, ఆప్యాయతలు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.

**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీలు**
ఈ సందర్భంగా జలగం సుశీల, వనగండ్ల జయమ్మ ఇద్దరు సోదరీమణులు తమ సోదరులైన కొమ్ము ప్రసాద్, కొమ్ము సంజీవ, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదర–సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను చాటుకున్నారు. అదేవిధంగా జలగం శోభ, పందుల స్వప్న, మిట్టగడుపుల శిరీష, బండ శైలజ తమ సోదరులైన కొమ్ము శ్రావణ్, కొమ్ము చైతన్య, కొమ్ము అభిలాష్, కొమ్ము సుమంత్, కొమ్ము ఉదయ్ కిరణ్ లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

**చిన్నారుల రాఖీలతో ఇంటిల్లిపాదీ సందడి**
పందుల ధ్రువ శ్రీ, మిట్టగడుపుల చార్విశ్రీ తన సోదరులైన ఉదయ్ సాహితీ ప్రభాత్, ఉజ్వల్, సుశీల్ ప్రణీత్, ధ్రువకుమార్, ఈషన్ సంగీత్, నిషాన్ సంగీత్ తదితరులకు రాఖీలు కట్టి చిన్నారుల ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే కొమ్ము మహీర,కొమ్ము జాశ్రిత, కొమ్ము ఐరా మహర్షి లు తమ సోదరులైన కొమ్ము గుణాన్ష్, కొమ్ము అతర్వ్, కొమ్ము షణ్ముఖ్ ధ్రువ్, కొమ్ము ఆరవ్ లకు రక్షాబంధన్ కట్టి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ వాతావరణం**
ఈ రాఖీ పౌర్ణమి వేడుకల్లో కొమ్ము పెద్ద కనకమ్మ, కొమ్ము చిన్న కనకమ్మ, కొమ్ము విజయలక్ష్మి , కొమ్ము సారిక, కొమ్ము ఉమ, జలగం వీరస్వామి, మిట్టగడుపుల భరత్, పందుల సతీష్, బండ వెంకన్న,కొమ్ము స్వాతి, కొమ్ము అమూల్య, కొమ్ము శృతి, కొమ్ము రజిత,కొమ్ము ఉమా సుమంత్, తదితరులు పాల్గొని వేడుకలను మరింత సందడిగా మార్చారు.

**రక్షాబంధన్‌పై వై. సత్యనారాయణ రెడ్డి సందేశం**
కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత ఉద్యోగి వై. సత్యనారాయణ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కాంపాటి వీరయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వై. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, రక్షాబంధన్ అనేది కేవలం రాఖీ కట్టే పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య జీవితాంతం నిలిచే ప్రేమ, నమ్మకం, బాధ్యత, రక్షణకు ప్రతీక అని అన్నారు. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఇలాంటి పండుగలను జరుపుకోవడం ద్వారా బంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. "మనసులు కలిస్తే బంధుత్వానికి హద్దులు ఉండవు. కుటుంబంలో ప్రేమ, పరస్పర గౌరవం, ఆప్యాయతలు ఉంటే అదే సమాజంలో ఐక్యతకు పునాది అవుతుంది. రాఖీ పౌర్ణమి ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందించి, సమాజంలో ప్రేమానురాగాలను విస్తరించాలి" అని ఆయన ఆకాంక్షించారు.

**మతసామరస్యానికి ప్రతీకగా సోనీ నజీర్ రాఖీ**
ఈ రక్షాబంధన్ వేడుకలకు మరో ప్రత్యేకతగా వెలిశాల నుంచి వచ్చిన సోనీ నజీర్ తన సోదరుడిగా భావించే డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు రాఖీ కట్టి, మిఠాయి తినిపించారు. మతాలు వేరు అయినప్పటికీ మనసుల్లో ప్రేమ, సోదరభావం ఉంటే మనుషుల మధ్య ఎలాంటి గోడలు ఉండవని చాటి చెప్పిన ఈ ఘట్టం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. ప్రేమకు ప్రతీక.
మతం కాదు.. మానవత్వమే గొప్పదని చెప్పే బంధం.
కులం కాదు.. సోదరభావమే సమాజాన్ని కలిపే శక్తి.
సోనీ నజీర్, డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు రాఖీ కట్టిన ఈ ఆత్మీయ సందర్భం కులమతాలకు అతీతంగా మానవ సంబంధాలను గౌరవించాలి, పరస్పర ప్రేమ–సోదరభావాలతో ముందుకు సాగాలి అనే గొప్ప సామాజిక సందేశాన్ని అందించింది.

**ప్రేమే బంధం.. మానవత్వమే మార్గం**
కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకున్న ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రేమ, ఆప్యాయతలు, అనుబంధాలు, మానవత్వం, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. భావోద్వేగాల నడుమ సాగిన ఈ వేడుకలు కుటుంబ సభ్యులందరికీ మధుర జ్ఞాపకంగా మిగిలాయి.

"రాఖీ బంధం ప్రతి ఇంటా ప్రేమను నింపాలి..
ప్రతి హృదయంలో సోదరభావాన్ని పెంచాలి..
ప్రతి మనిషిలో మానవత్వాన్ని మేల్కొలపాలి..
కులమతాలకు అతీతంగా సమాజమంతా ఐక్యంగా ముందుకు సాగాలి"
అనే సందేశాన్ని ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు చాటిచెప్పాయి.

# కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కి మహిళామణుల రాఖీ శుభాకాంక్షలు ..




**కూకట్ పల్లి, ఆగస్టు 29, నేటి శుభోదయ :**
శుక్రవారం రోజు సోదర సోదరీమణులు ఆనందంగా జరుపుకునే రక్షాబంధన్ సందర్భంగా బాలానగర్ లోనీ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కార్యాలయములో మహిళలు పెద్ద సంఖ్యలో బండి రమేష్ కి రాఖీకట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కామినేని శ్రీనివాస్ రావు కి రాఖీ కట్టిన మహిళా సోదరిమణుల కి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# నూతన డివిజన్ అధ్యక్షుడు జాజిరావు శ్రీనివాస్ కి ఘన సన్మానం..



**మియాపూర్ ,ఆగస్టు29, నేటి శుభోదయ :**
మక్త మహబూబ్‌పేట్ 241వ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిగా జాజిరావు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ నూతన డివిజన్ అధ్యక్షుడు జాజిరావు శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ 241వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన అధ్యక్షుడిని కోరారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్ , శివారెడ్డి , కుమారస్వామి , కొంచె బాబు , రామకృష్ణ , రాము, నవీన్ , శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యకు మరో అడుగు.. అట్టేపల్లి రామప్రభు.



**శేరిలింగంపల్లి, ఆగష్టు 29, నేటి శుభోదయ :**
శనివారం రోజు శేరిలింగంపల్లినియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని పెబ్బల్స్ బే అపార్ట్మెంట్ ను సందర్శించిన అట్టేపల్లి రామప్రభు పెబ్బల్స్ బే అపార్ట్‌మెంట్ వాసులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, మురుగు నీటి కాలుష్యంతో చెరువు కలుషితం అయిపోయి విపరీతంగా దోమల బెడద లాంటి సమస్యల పరిష్కారం, చెరువు సుందరీకరణ,అభివృద్ధి అంశాలపై అపార్ట్‌మెంట్ వాసులతో నేరుగా చర్చించి, వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుని, పరిష్కారం కోసం బాధ్యతగా ముందుకు సాగడమే మా విధానం అని రామప్రభు తెలియజేశారు. ప్రజల గొంతుక గా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మియాపూర్ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు మందేపూడి వెంకటేశ్వర్లు, మొవ్వ కృష్ణ ప్రసాద్, కాకర్ల మధు, చావ రాధాకృష్ణ, చందన నరేంద్ర, సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్, పి. వెంకటస్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటు కుమార్, నాని, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

- గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో కేక్ కట్ చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి రజనీష్ కర్ణాటక్



**ఖైరతాబాద్, ఆగష్టు 29, నేటి శుభోదయ**
బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖైరతాబాద్ బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రజనీష్ కర్ణాటక్ కేక్ కట్ చేశారు. శనివారంబ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మనోజ్ శ్రీ వాత్సవ, జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్,, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రోజా రమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు పుస్తకాలు, కళాశాల బ్యాగుల పంపిణీ.



**ఏన్కూర్, ఆగష్టు 29, నేటి శుభోదయ**
ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతులను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీట కోటి సింహాచలం విద్యార్థులకు సుమారు రూ.2 వేల విలువైన తెలుగు కాపీ పుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వెల్‌కమ్ కిట్‌లో భాగంగా విద్యార్థులకు ఉచితంగా కళాశాల బ్యాగులను అందజేశారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, వ్యవహారిక భాషోద్యమంలో గిడుగు వెంకట రామమూర్తి చేసిన విశేష సేవలను ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపన్యాసకురాలు బి. రమాదేవి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి జి. కృష్ణ ప్రసాద్‌లను సన్మానించారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పురిటి ఖర్చుకు ఇక చెక్

- సుగుణ హాస్పిటల్‌లో రూ.15 వేలకే డెలివరీ
- నార్మల్ అయినా, సిజేరియన్ అయినా ఒకే ప్యాకేజీ









**ఖమ్మం, ఆగష్టు 29, నేటి శుభోదయ :** బిడ్డ పుట్టబోతుందన్న ఆనందం ఒకవైపు.. డెలివరీ ఖర్చెంత అవుతుందోనన్న ఆందోళన మరోవైపు. ప్రస్తుతం వైద్య ఖర్చులు భారీగా పెరిగిపోతున్న నేపథ్యంలో సామాన్య కుటుంబాల్లో ఇదొక పెద్ద సమస్యగా మారింది. నెలల తరబడి బిడ్డ కోసం ఎదురుచూసిన కుటుంబం, ప్రసవ సమయం దగ్గరపడే కొద్దీ ఆసుపత్రి ఖర్చుల గురించి లెక్కలు వేసుకోవాల్సి వస్తోంది. పరీక్షలు, మందులు, డెలివరీ ఛార్జీలు, మత్తు వైద్యుడి సేవలు, ఇలా ఒక్కో ఖర్చు కలుస్తూ చివరకు పెద్ద మొత్తంగా మారుతోంది. నార్మల్ డెలివరీ అనుకున్నా పరిస్థితులను బట్టి సిజేరియన్ చేయాల్సి వస్తే ఖర్చు మరింత పెరుగుతుంది. ఇలాంటి సమయంలో తల్లీబిడ్డల ఆరోగ్యంతో పాటు కుటుంబాల ఆర్థిక భారాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని సుగుణ హాస్పిటల్ ప్రత్యేక ప్రసవ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

**- రూ.15 వేలకే డెలివరీ**

నార్మల్ డెలివరీ అయినా, సిజేరియన్ డెలివరీ అయినా, కేవలం రూ.15 వేలకే ప్రత్యేక ప్యాకేజీ అందించేందుకు సుగుణ హాస్పిటల్ శ్రీకారం చుట్టింది. ఈ ప్యాకేజీలో డెలివరీ ఛార్జీలతో పాటు అవసరమైన మందులు, అనస్థీషియా వైద్యుని సేవలు, రక్త పరీక్షలు, డెలివరీకి సంబంధించిన అవసరమైన ఇతర సేవలను కూడా అందిస్తోంది. దీంతో ప్రసవం కోసం ఆసుపత్రిని ఆశ్రయించే కుటుంబాలకు ఖర్చు విషయంలో కొంత ఊరట లభించే అవకాశం ఉంది.

**- ఇక ఆనందమే, ఆందోళన వద్దు**

బిడ్డ పుట్టడం ప్రతి కుటుంబానికి జీవితంలో మరచిపోలేని సందర్భం. కానీ ఆ ఆనంద సమయంలోనే "బిల్లు ఎంత వస్తుందో?" అన్న ఆలోచన వెంటాడితే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోజువారీ సంపాదనపై ఆధారపడే కుటుంబాల నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు.. ఒక్కసారిగా వచ్చే పెద్ద వైద్య ఖర్చు కుటుంబ బడ్జెట్‌ను మార్చేస్తుంది. కొందరైతే అప్పులు చేయాల్సిన పరిస్థితిని కూడా ఎదుర్కొంటారు. అందుకే వైద్యం అందుబాటులో ఉండటమే కాదు.. దాని ఖర్చు కూడా సామాన్యుడికి అందుబాటులో ఉండాలి అన్న ఆలోచనతో సుగుణ హాస్పిటల్ ఈ ప్రత్యేక ప్యాకేజీని అందిస్తోంది.

**- తల్లికి భరోసా, కుటుంబానికి ఊరట**

ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యమే మొదటి ప్రాధాన్యం. అదే సమయంలో కుటుంబ సభ్యులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందకుండా ఉండటం కూడా అవసరం. తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా అతి తక్కువ ఖర్చులో ప్రసవ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్యాకేజీని తీసుకొచ్చినట్లు సుగుణ హాస్పిటల్ యాజమాన్యం చెబుతోంది. ప్రసవం కోసం ఆసుపత్రిని సంప్రదించే వారు ప్యాకేజీలో ఏమేమి ఉంటాయి, అదనంగా అవసరమయ్యే వైద్య సేవలకు అయ్యే ఖర్చులు ఏంటి అనే విషయాలను ముందుగానే తెలుసుకోవడం మంచిది.

**- ఖర్చు తగ్గితే, ఆనందం రెట్టింపు**

వైద్యం ఖరీదవుతున్న ఈ రోజుల్లో కుటుంబానికి వచ్చే పెద్ద ఖర్చుల్లో ప్రసవ వ్యయం కూడా ఒకటి. అలాంటి సమయంలో అందుబాటు ధరలో వైద్య సేవలు అందించే ప్రయత్నాలు సామాన్య కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయి. బిడ్డ పుట్టే వేళ.. కుటుంబం హాస్పిటల్ బిల్లు గురించి కాకుండా బిడ్డ భవిష్యత్తు గురించి ఆలోచించాలి. అందుకే తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూనే కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో సుగుణ హాస్పిటల్ అందిస్తున్న రూ.15 వేల ప్రసవ ప్యాకేజీ ప్రతి కుటుంబానికి భరోసాగా కనిపిస్తోంది.

# మ్యారేజ్ బ్యూరోలు..
## పెళ్లి సంబంధాలా.? డబ్బు దందాలా.?

- జీవిత భాగస్వామి కోసం వెతికే కుటుంబాలే టార్గెట్టా.?
- రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి 'సర్వీస్ ఛార్జీ' వరకుపారదర్శకతపై ప్రశ్నలు
- బయోడేటాల మాటున వ్యక్తిగత సమాచారం భద్రమేనా.?
- తప్పుడు ప్రొఫైళ్లు, నకిలీ హామీలపై పర్యవేక్షణ ఏదీ.?
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మ్యారేజ్ బ్యూరోలు పేరిట అక్రమాలు పై ప్రత్యేక కథనం



**నేటి శుభోదయ :**
పెళ్లి.. ప్రతి కుటుంబానికి జీవితంలో అత్యంత కీలకమైన నిర్ణయం. తమ పిల్లలకు మంచి జీవిత భాగస్వామి దొరకాలని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. విద్య, ఉద్యోగం, కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థితి, వ్యక్తిత్వం.. ఇలా ఎన్నో అంశాలను పరిశీలించి సంబంధం ఖరారు చేసుకోవాలని భావిస్తారు. ఈ అవసరాన్నే వ్యాపార అవకాశంగా మలుచుకుంటున్నాయన్న ఆరోపణలు కొన్ని మ్యారేజ్ బ్యూరోలపై వినిపిస్తున్నాయి. సంబంధాల కోసం వచ్చే కుటుంబాల నుంచి రిజిస్ట్రేషన్ ఫీజులు, సేవా రుసుములు, ప్రొఫైల్ ఛార్జీలు తదితర పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.సంబంధం కుదిరితే ఒక రకమైన రుసుము.. కుదరకపోతే మరో రకమైన సమాధానం.. మరిన్ని సంబంధాలు చూపిస్తామని అదనపు చెల్లింపులు.. ఇలా కొన్ని సంస్థల వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు మ్యారేజ్ బ్యూరో అంటే ఏమిటి? వారి బాధ్యత ఎంతవరకు.? కస్టమర్ నుంచి డబ్బు తీసుకున్న తర్వాత సేవల పరిధి ఏమిటి? సంబంధం చూపించడం మాత్రమేనా.? లేక ఇచ్చే సమాచారాన్ని ధ్రువీకరించే బాధ్యత కూడా ఉందా.? అన్నది స్పష్టత అవసరమైన అంశంగా మారింది.పెళ్లి సంబంధమా.. వ్యాపార సంబంధమా.?జీవిత భాగస్వామి కోసం మ్యారేజ్ బ్యూరోను ఆశ్రయించే కుటుంబాలు సాధారణంగా నమ్మకంతో తమ వ్యక్తిగత సమాచారాన్ని అందిస్తాయి. పేరు, వయసు, విద్యార్హతలు, ఉద్యోగం, ఆదాయం, కుటుంబ వివరాలు, చిరునామా, ఫోన్ నంబర్, ఫొటోలు వంటి సమాచారం అందులో ఉంటుంది.ఈ సమాచారం ఎంత భద్రంగా ఉంటుంది.? ఎవరి చేతుల్లోకి వెళ్తుంది.? ఇతరులకు అనుమతి లేకుండా పంచుతున్నారా.? ప్రొఫైల్ తొలగించిన తర్వాత డేటా పూర్తిగా తొలగిస్తారా.? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.పెళ్లి సంబంధం కోసం ఇచ్చిన సమాచారం వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించకుండా ఉండేందుకు స్పష్టమైన విధానం ఉండాలి. వినియోగదారులకు ఆ విధానం ముందుగానే తెలియజేయాలి.'100 శాతం గ్యారంటీ'.. అసలు సాధ్యమేనా.?కొన్ని సంస్థలు ఆకర్షణీయమైన ప్రకటనలతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయన్న విమర్శలు ఉన్నాయి. 'మంచి సంబంధాలు', 'వెరిఫైడ్ ప్రొఫైల్స్', 'త్వరిత వివాహం', 'ప్రత్యేక సంబంధాలు' వంటి ప్రచార పదజాలంతో కుటుంబాలను ఆకర్షించడం సాధారణంగా మారింది.కానీ ఒక సంబంధం నిజంగా వివాహానికి దారితీస్తుందా.? అది ఎవరి నియంత్రణలో ఉంటుంది.? కుటుంబాల నిర్ణయాలు, వ్యక్తుల అభిప్రాయాలు, సామాజిక పరిస్థితులు, ఇతర అనేక అంశాలు వివాహ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి.అందువల్ల 'వివాహం గ్యారంటీ' వంటి ప్రచారాల వెనుక వాస్తవం ఏమిటి.? అన్నది వినియోగదారులు తెలుసుకోవాల్సిన అంశం.రిజిస్ట్రేషన్ ఫీజు.. మళ్లీ సర్వీస్ ఛార్జీమ్యారేజ్ బ్యూరోలపై వినిపించే ప్రధాన ఫిర్యాదుల్లో ఫీజుల పారదర్శకత ఒకటి. మొదట రిజిస్ట్రేషన్ కోసం ఒక మొత్తం చెప్పి.. ఆ తర్వాత అదనపు సేవల పేరుతో మరిన్ని మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రొఫైల్ తయారీ, ఫొటో ఎంపిక, ప్రత్యేక సంబంధాలు, సంప్రదింపు వివరాలు, సమావేశాల ఏర్పాట్లు వంటి పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్న సంస్థలు ఉంటే.. ఆ సేవలకు ముందుగానే ధరలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.ఏ సేవకు ఎంత.? మొత్తం ప్యాకేజీ ఎంత.? రిఫండ్ నిబంధనలు ఏమిటి.? అనే వివరాలు రాతపూర్వకంగా ఇవ్వాలి.సంబంధం కుదరకపోతే డబ్బు సంగతేంటి.?ఒక కుటుంబం మ్యారేజ్ బ్యూరోకు డబ్బు చెల్లించిన తర్వాత సంబంధం కుదరకపోతే ఏం జరుగుతుంది.? ఫీజు తిరిగి ఇస్తారా.? లేక ఒకసారి చెల్లించిన తర్వాత తిరిగి ఇవ్వమంటారా.?రిఫండ్ పాలసీని ముందుగానే స్పష్టంగా చెప్పకపోతే తర్వాత వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. వినియోగదారులు చెల్లించే ప్రతి రూపాయికి రసీదు ఇవ్వడం, సేవల వివరాలను రాతపూర్వకంగా అందించడం అవసరం.రసీదు లేని చెల్లింపులు.. వివాదం వచ్చినప్పుడు ఆధారం లేకుండా చేసే పరిస్థితి తలెత్తవచ్చన్నది వినియోగదారుల ఆందోళన.బయోడేటా వెనుక అసలు కథ ఏమిటి.?మ్యారేజ్ బ్యూరోలో నమోదయ్యే ప్రతి ప్రొఫైల్ నిజమైనదేనా.? అందులో పేర్కొన్న ఉద్యోగం, విద్యార్హతలు, ఆదాయం, ఆస్తులు, కుటుంబ నేపథ్యం తదితర వివరాలను ఎవరైనా ధ్రువీకరిస్తున్నారా.?ఒక వ్యక్తి తన గురించి తప్పుడు సమాచారం ఇచ్చినా.. అది ధ్రువీకరించకుండా మరో కుటుంబానికి పంపితే తర్వాత ఏర్పడే సమస్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు.?మ్యారేజ్ బ్యూరోలు 'సంబంధాలు చూపించే సంస్థలు' మాత్రమేనా.? లేక 'వెరిఫైడ్ సంబంధాలు' అని ప్రచారం చేస్తే వాటిని నిజంగా ధ్రువీకరించే బాధ్యత తీసుకుంటున్నారా.? అన్నది కీలక ప్రశ్న.నకిలీ ప్రొఫైళ్ల ముప్పు..ఆన్‌లైన్ కాలంలో నకిలీ పేర్లు, తప్పుడు ఫొటోలు, కల్పిత ఉద్యోగ వివరాలతో ప్రొఫైళ్లు సృష్టించడం కష్టమైన పని కాదు. ఇలాంటి ప్రొఫైళ్లను గుర్తించేందుకు సంస్థలు ఏమైనా ధ్రువీకరణ ప్రక్రియ పాటిస్తున్నాయా.?ఆధార్, విద్యా ధ్రువపత్రాలు, ఉద్యోగ వివరాలు వంటి వ్యక్తిగత పత్రాలను సేకరించడం జరిగితే వాటి భద్రత మరింత ముఖ్యమవుతుంది. పత్రాలు సేకరించడం మాత్రమే కాకుండా వాటిని ఎలా భద్రపరుస్తున్నారు.? ఎవరికి యాక్సెస్ ఉంటుంది.? ఎప్పుడు తొలగిస్తారు.? అనే అంశాలపై స్పష్టమైన విధానం అవసరం.ఒకే ప్రొఫైల్.. పలువురికి..కొన్ని మ్యారేజ్ బ్యూరోలపై వినిపించే మరో ప్రశ్న.. ఒకే ప్రొఫైల్‌ను పలువురు కుటుంబాలకు చూపించి వేర్వేరు సేవా రుసుములు వసూలు చేస్తున్నారా.? అన్నది.ఇది వాస్తవమైతే వినియోగదారులకు పారదర్శకత లేకపోవడమే అవుతుంది. ఒక ప్రొఫైల్ అందుబాటులో ఉందా.? ఇప్పటికే సంబంధం కొనసాగుతోందా.? సంబంధం తిరస్కరించబడిందా.? వివాహం జరిగిపోయిందా.? వంటి వివరాలను సంస్థలు ఎప్పటికప్పుడు నవీకరించాల్సిన అవసరం ఉంది.ఫొటోలు.. వ్యక్తిగత సమాచారానికి రక్షణ ఉందా.?పెళ్లి సంబంధం కోసం ఇచ్చే ఫొటోలు సాధారణ ఫొటోలు కావు. వాటితో పాటు కుటుంబ వివరాలు, ఫోన్ నంబర్లు, ఉద్యోగ సమాచారం వంటి అంశాలు ఉంటాయి.ఈ డేటా ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లోకి వెళ్లినా.. అనధికారికంగా ప్రచారం జరిగినా.. బాధితులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.అందువల్ల డేటా సేకరణకు ముందు అనుమతి.. వినియోగానికి స్పష్టమైన నిబంధనలు.. మూడో వ్యక్తికి ఇవ్వాలంటే సమ్మతి.. డేటా తొలగింపుపై హక్కు వంటి అంశాలు స్పష్టంగా ఉండాలి.ఆన్‌లైన్ ప్రకటనలు.. ఆఫ్‌లైన్ వాస్తవాలుసామాజిక మాధ్యమాలు, వెబ్‌సైట్లు, వాట్సాప్ గ్రూపుల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు కనిపిస్తున్నాయి. 'వెయ్యిలాది సంబంధాలు', 'వెరిఫైడ్ ప్రొఫైల్స్', 'ప్రత్యేక వర్గాల సంబంధాలు' అంటూ ప్రచారం చేస్తున్న సంస్థలు తమ గణాంకాలకు ఆధారం చూపుతున్నాయా.?ప్రకటనలో చెప్పిన సేవ కార్యాలయంలో వాస్తవంగా అందుతున్నదా? సంస్థకు సరైన కార్యాలయ చిరునామా ఉందా.? యాజమాన్య వివరాలు వెల్లడిస్తున్నారా.? ఫీజుల నిబంధనలు స్పష్టంగా ఉన్నాయా? వంటి విషయాలను వినియోగదారులు పరిశీలించాలి.మ్యారేజ్ బ్యూరోనా.. డేటా సెంటరా.?ఇది అత్యంత కీలకమైన ప్రశ్న.వేలాది కుటుంబాల వ్యక్తిగత వివరాలు ఒకే సంస్థ వద్ద ఉంటే.. వాటి భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. ముఖ్యంగా యువతీ యువకుల ఫొటోలు, ఫోన్ నంబర్లు, ఉద్యోగ వివరాలు, కుటుంబ నేపథ్యం వంటి సమాచారం బయటకు వెళ్తే దుర్వినియోగానికి అవకాశం ఉంటుంది.అందుకే మ్యారేజ్ బ్యూరోల నిర్వహణలో డేటా భద్రతను ఒక ప్రధాన బాధ్యతగా పరిగణించాల్సిన అవసరం ఉంది.ఫీజుల పట్టిక ఎందుకు ఉండకూడదు.?ఒక మ్యారేజ్ బ్యూరోకు వెళ్లిన వ్యక్తికి అక్కడి సేవల గురించి ముందుగానే స్పష్టత ఉండాలి.రిజిస్ట్రేషన్ – ఇంతప్రొఫైల్ సేవ – ఇంతప్రత్యేక సంబంధాల సేవ – ఇంతఇతర సేవలు – ఇంతరిఫండ్ నిబంధనలు – ఇవిఅనే విధంగా ఫీజుల వివరాలను స్పష్టంగా ప్రదర్శిస్తే అనుమానాలకు తావుండదు.'మాట మీద ఫీజు' కంటే 'రాతలో ఫీజు' ఉంటేనే పారదర్శకత.రసీదు లేకుండా నగదు లావాదేవీలపై ప్రశ్నలుసేవలకు చెల్లించే ప్రతి మొత్తానికి రసీదు ఇవ్వడం వినియోగదారుడి హక్కులకు రక్షణ కల్పిస్తుంది. రసీదు లేకుండా చెల్లించిన మొత్తంపై తర్వాత వివాదం వస్తే ఇరువర్గాల మధ్య సమస్య తలెత్తే అవకాశం ఉంది.అందువల్ల డిజిటల్ చెల్లింపులు, రసీదులు, ఒప్పంద పత్రాలు వంటి పారదర్శక విధానాలను పాటించడం సంస్థలకు కూడా రక్షణే.బాధితులు ఎక్కడికి వెళ్లాలి.?సంబంధం పేరుతో మోసం జరిగిందని అనిపిస్తే.. తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిసితే.. వ్యక్తిగత డేటా దుర్వినియోగమైందని అనుమానం వస్తే.. అధిక రుసుములు వసూలు చేశారని ఫిర్యాదు ఉంటే బాధితులు ఎక్కడ ఫిర్యాదు చేయాలి.?ప్రతి మ్యారేజ్ బ్యూరో తమ కార్యాలయంలో ఫిర్యాదు పరిష్కార విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలి. సంస్థ యాజమాన్యం, సంప్రదింపు వివరాలు, ఫిర్యాదు అధికారి వివరాలు అందుబాటులో ఉండాలి.మోసం లేదా సైబర్ దుర్వినియోగం జరిగిన సందర్భాల్లో సంబంధిత చట్టపరమైన సంస్థలను ఆశ్రయించడం కూడా అవసరం.పెళ్లి ఆశను వ్యాపార వస్తువుగా మార్చొద్దుపెళ్లి అనేది కుటుంబాల భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధపడే పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిసితిని ఎవరైనా వ్యాపార ప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తే అది తీవ్ర ఆందోళన కలిగించే అంశమే.మ్యారేజ్ బ్యూరోలు సేవలు అందించడం తప్పు కాదు. సంబంధాలను పరిచయం చేయడం, కుటుంబాలను కలపడం సమాజంలో అవసరమైన సేవే. కానీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, సమాచారాన్ని రక్షించడం, ఫీజుల్లో పారదర్శకత పాటించడం, తప్పుడు హామీలు ఇవ్వకపోవడం, ఫిర్యాదులను పరిష్కరించడం కూడా అంతే అవసరం.ప్రభుత్వ పర్యవేక్షణ అవసరమా.?మ్యారేజ్ బ్యూరోల వ్యవహారశైలిపై ఫిర్యాదులు పెరుగుతున్నాయంటే సంబంధిత విభాగాలు పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. సంస్థల నమోదు, కార్యాలయ వివరాలు, వినియోగదారులకు అందించే సేవలు, ఫీజుల పారదర్శకత, డేటా రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడం అవసరం.అన్ని మ్యారేజ్ బ్యూరోలను ఒకే గాటన కట్టడం సరికాదు. నిజాయితీగా సేవలు అందించే సంస్థలు కూడా ఉన్నాయి. అయితే కొద్దిమంది కారణంగా మొత్తం రంగంపై అనుమానాలు రావడం ఆ రంగానికే నష్టం.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలిమ్యారేజ్ బ్యూరోను ఆశ్రయించే ముందు సంస్థ గురించి తెలుసుకోవాలి. కార్యాలయ చిరునామా, ఫీజు వివరాలు, రసీదు, సేవల నిబంధనలు, రిఫండ్ పాలసీ వంటి అంశాలను ముందుగానే తెలుసుకోవాలి.ఎవరైనా వ్యక్తి గురించి బ్యూరో సమాచారం ఇచ్చిందని మాత్రమే నమ్మి వివాహ నిర్ణయం తీసుకోకూడదు. ఉద్యోగం, విద్యార్హత, కుటుంబ నేపథ్యం, ఆర్థిక వివరాలు వంటి అంశాలను కుటుంబ స్థాయిలో స్వతంత్రంగా ధ్రువీకరించుకోవడం అత్యంత అవసరం.మ్యారేజ్ బ్యూరో అనేది సంబంధం చూపించే వేదిక మాత్రమే.. జీవిత భాగస్వామిని నిర్ణయించే సంస్థ కాదు. అందుకే బ్యూరో ఇచ్చే సమాచారాన్ని తుది నిజంగా భావించకుండా కుటుంబాలు కూడా జాగ్రత్త వహించాలి.అదే సమయంలో సేవల పేరుతో డబ్బు తీసుకునే సంస్థలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. ఫీజుల్లో పారదర్శకత ఉండాలి.. రసీదులు ఇవ్వాలి.. తప్పుడు హామీలు ఉండకూడదు.. నకిలీ ప్రొఫైళ్లకు చోటు ఉండకూడదు.. వ్యక్తిగత డేటాకు రక్షణ ఉండాలి.. ఫిర్యాదులకు స్పందన ఉండాలి.పెళ్లి సంబంధం కోసం వచ్చిన కుటుంబం.. ఒక కస్టమర్ మాత్రమే కాదు. ఒకరి జీవిత భవిష్యత్తును మీ చేతుల్లో పెట్టి వచ్చిన కుటుంబం. ఆ నమ్మకాన్ని డబ్బుతో కొలిస్తే.. సంబంధాల రంగానికే మచ్చ.మ్యారేజ్ బ్యూరోలపై పర్యవేక్షణ పెరగాలి.. పారదర్శకత రావాలి.. మోసాలకు అడ్డుకట్ట పడాలి. పెళ్లి ఆశతో వచ్చే కుటుంబాలకు 'సంబంధం' కావాలి.. 'సందేహం' కాదు

# ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాదారుడిపై పీడీ చట్టం

- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నగర కమిషనర్ సీరియస్
- రేషన్ బియ్యం అక్రమ రవాణాలో వరుస కేసులు నమోదైనా మారని తీరు..
- భవానీనగర్ పోలీసుల కఠిన చర్య
- నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో చంచల్‌గూడ జైలుకు తరలింపు



**హైదరాబాద్ , ఆగస్టు 29, నేటి శుభోదయ :** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి, నిల్వ చేసి, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యక్తిపై హైదరాబాద్ నగర పోలీసులు పీడీ చట్టాన్ని ప్రయోగించారు. వరుసగా కేసులు నమోదవుతున్నా అక్రమ బియ్యం దందాను కొన సాగిస్తున్న మహమ్మద్ రఫీక్ (24)పై నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు భవానీనగర్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.

పేదల బియ్యమే అక్రమార్కుడికి ఆదాయ వనరు
ప్రభుత్వం పేదలకు తక్కువ ధరకు అందించే ప్రజా పంపిణీ బియ్యాన్ని వివిధ మార్గాల్లో అక్రమంగా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ రఫీక్ లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం ఉద్దేశించిన బియ్యం పక్కదారి పట్టడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం దెబ్బతినడమే కాకుండా ప్రభుత్వానికి, పౌర సరఫరాల సంస్థకు ఆర్థిక నష్టం వాటి ల్లుతోందని పేర్కొన్నారు. ఇలా నగరంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టామని అధికారులు తెలిపారు కేసులు నమోదైనా.. అక్రమ దందాకు బ్రేక్ లేదురఫీక్‌పై ఇప్పటికే భవానీనగర్, మీర్‌చౌక్, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి.

- ★ భవానీనగర్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 82/2026.
- ★ మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 92/2026.
- ★ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 210/2025.

రేషన్ బియ్యం అక్రమ రవాణా లోవరుసగా కేసులు నమోదైనప్పటికీ ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న నేపథ్యంలో అతడి కార్యకలాపాలను నియంత్రించేందుకు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కమిషనర్ ఆదేశాలు.. పోలీసుల కఠిన చర్య**
హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పీడీ చట్టం కింద నిర్బంధానికి సంబంధించి ఆగస్టు 13న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసులు ఆగస్టు 29న మహమ్మద్ రఫీక్‌ను అదుపులోకి తీసుకుని పీడీ చట్టం కింద నిర్బంధించారు. అనంతరం తదుపరి చర్యల కోసం చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. అయితే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఈ వ్యవహారంపై కమి షనర్ సైతం సీరియస్ గా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**పేదల బియ్యంతో వ్యాపారమా..?**
ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి సొమ్ము చేసుకునే వారిపై ఇక కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే అక్రమ బియ్యం దందాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**రంగారెడ్డి జిల్లా పరిధిలో చర్యలు ఎప్పుడు..?**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతుందని ముఖ్యంగా (మంగళపల్లి) బొంగు లూరు గేట్, తుర్కయంజాల్, బాలాపూర్, హయత్ నగర్, పెద్ద అంబర్పేట్, తుర్కయంజాల్ కట్టకింద, చంపాపేట్, సైదాబాద్, పెద్ద గోల్కొండ అమంగల్ షామీర్పేట్ రామవరం తదితర ప్రాంతాలలో కొన్ని సంవత్సరాల నుండి పెద్ద పెద్దను అడ్డకు తీసుకొని గోదాములు నడిపిస్తున్నారని గతంలో వీళ్ళపై సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి పట్టుకుని కేసులు నమోదు చేశారు. అయిన ఇప్పటికీ ఈ దందా సాగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో గత నెల రోజుల నుండి ఈ ప్రాంతాలలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుం దని వీళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు చెప్పిన ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారు వచ్చి చూడాలి.

# విద్యార్థులకు పుస్తకాలు, కళాశాల బ్యాగుల పంపిణీ.



**ఏన్కూర్, ఆగస్టు29, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతులను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీటా కోటి సింహచలం విద్యార్థులకు సుమారు రూ.2 వేల విలువైన తెలుగు కాపీ పుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వెల్‌కమ్ కిట్‌లో భాగంగా విద్యార్థులకు ఉచితంగా కళాశాల బ్యాగులను అందజే శారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, వ్యవహారిక భాషోద్యమంలో గిడుగు వెంకట రామమూర్తి చేసిన విశేష సేవలను ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపన్యాసకు రాలు బి. రమాదేవి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి జి. కృష్ణ ప్రసాద్‌లను సన్మానించారు. అధ్యా పకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- డీఎస్పీ అరుణ్ కుమార్**



**భద్రాచలం, ఆగస్టు29, నేటి శుభోదయ :** భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ అరుణ్ కుమార్ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సందర్శిం చారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి సిబ్బంది విధుల నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవర ణలో అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్, దేవాలయాల పరిస రాలు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని తెలిపారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణిం చడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిం చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసర మైన చర్యలు చేపట్టాలని, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని సూచించారు. బ్లాక్‌ఫిల్మ్ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలను ఎప్ప టికప్పుడు గుర్తించి వెంటనే నియంత్రించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్య లను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తిరుపతి పాల్గొన్నారు.



# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఆఫ్ క్యాంపస్ ప్రాంగణ నియామకాలు

**ఖమ్మం, ఆగస్టు 28, నేటి శుభోదయ :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ సత్య నారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు 29 న ఉదయం 10:00 గంటల నుంచి 04:00 గంటల వరకు దరిపల్లి అనంతరాములు ఆడిటోరియం నందు ప్రముఖ ఎస్.ఎల్.బి ఏజెన్సీస్ వారి సౌజన్యంతో వివిధ కంపెనీల కొరకు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా అర్హత, ప్రతిభ కలిగిన 11 మందిని ఎంపిక చేసి వారిని తదుపరి ఇంటర్వ్యూకి సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ రోజు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు సెప్టెంబర్ 2,3 తారీఖులలో ఉదయం 10:00 గంటలకు తదుపరి, ఫైనల్ ఇంటర్వ్యూలు కలవు. ఈ ఆఫ్ క్యాంపస్ ప్రాంగణ నియామకాలకు ఖమ్మం తో పాటు చుట్టుపక్కల ఉన్న భద్రాచలం, ఇల్లందు, మహబూబ్, వరంగల్, సూర్యాపేట, మిర్యాలగూడ, యాదాద్రి భువనగిరి, హైదరా బాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.ఈ ప్రాంగణ నియామకాలకి ఎస్.ఎల్.బి ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటెక్ 2 సం||లు పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఏం టి ఎ ఆర్ కంపెనీ ద్వారా కంపెనీ నందు నెలకు రూ 19,000/- తో జాబ్, కంపెనీ వారు జాబ్ తో పాటు కంపెనీ లోనే డిప్లొమా చదువుకొనే అవకాశాలను కల్పించటం, తద్వారా ఉన్నత విద్య కి వెళ్లే చక్కని మార్గాన్ని ఈ కంపెనీ వారు కల్పించటం, జాయిన్ అయ్యే ప్రతి ఒక్కరి అదృష్టంగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దరిపల్లి కిరణ్ ప్రిన్సిపాల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ కళాశాలలో ప్లేస్మెంట్ ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ప్లేస్మెంట్ లక్ష్యంగా, మా దగ్గరకి వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థులను కంపెనీ లకు పంపించే విధంగా మా కళాశాల "దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్" పనిచేస్తుందని తెలిపారు. ఏజెన్సీ వారు 30/08/2026 రోజున కూడా అందుబాటులో కళాశాల నందు ఉదయం 10:00 గంటలకు అందుబాటులో ఉంటారని బిటెక్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట్, కరస్పాం డెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ వెంకట్, డిప్లొమా అకడమిక్ ఇంచార్జ్ ఉమారాణి, బిటెక్ అకాడమిక్ ఇంచార్జీ నీలిమ, వివిధ విభాగాల అధిపతులు వెంకట్రావు, పుల్లయ్య, రామ్ కుమార్, టీచింగ్ స్టాఫ్ రవళిక, విజయ భవాని, చంద్రకళ, ప్రియ, రమేష్, శ్రీను, రమ్యశ్రీ, కళాశాల సిబ్బంది ప్రవీణ్, ప్రసన్నలక్ష్మి , రెహమతి, విద్యార్థిని విద్యార్థులు సెలెక్ట్ ఐన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.






Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620